మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | శనివారం • 11-3-2023 • సంపుటి:7 • సంచిక:65 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

ఫాల్గుణమాసం, శనివారం, తిథి: చవితి, సా.10.05 వరకు, నక్షతం: స్వాతి, ఉ.7.11 నుంచి రేపు ఉ.8.00 వరకు, వర్జ్యం: మ.12.58-2.37 వరకు, దుర్ముహూర్తం: మ.12.02-12.49 వరకు, రాహుకాలం: ఉ.9.28-10.57 వరకు

ప్రజాస్వామ్యం గురించి మాకు పాఠాలు చెప్పక్కర్లేదు

విదేశీ మీడియాపై కేంద్రమంత్రి ఫైర్ 2

ఆ విషయంలో ఆస్ట్రేలియా పీఎం హామీ ఇచ్చారు: మోదీ

లక్ష్యాల కంటే ఎక్కువ రుణాలు

- 124.69%గా ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నా
- కొన్ని రంగాల పనితీరు ప్రశంసనీయం
- మరింత అనుకూల, కార్యాచరణ దృక్పథంతో ముందడుగు వేయాలి
- ప్రభుత్వ చురుకైన విధానాలతో రాష్ట్ర అభివృద్ధి
- సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు

అమరావతి, మార్చి 10 (మనం న్యూస్): తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన 222వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. గత ఏడాది ఎంతమేర రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకున్నది వెల్లడించింది ఎస్ఎల్బీసీ.ప్రాథమిక రంగానికి ఇవ్వాల్సిన రుణాలన్నీ దాదాపుగా ఇచ్చామనీ, మిగిలిన రంగాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల కన్నా ఎక్కువరుణాలు ఇచ్చామని పేర్కొంది. ప్రాథమిక రంగానికి 2022-23 రుణప్రణాళిక లక్ష్యం రూ. 2,35,680 కోట్లు.. ఇచ్చిన రుణాలు రూ.2,34,442 కోట్లు.. 99.47శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని వెల్లడించారు. వ్యవసాయరంగానికి రుణాల లక్ష్యం రూ. 1,64,740 కోట్లు కాగా 1,72,225 కోట్లు ఇచ్చామని.. 104.54 శాతం చేరుకున్నామని పేర్కొంది. ఎంఎస్ఎంఈ రంగానికి రుణాల లక్ష్యం రూ. 50,100 కోట్లు అయితే రూ. 53,149 కోట్లు ఇచ్చామని.. 106.09 శాతం మేర రుణాలు పంపిణీ చేశామన్నారు. ప్రాథమికేతర రంగానికి రూ.83,800 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా, రూ. 1,63,903 కోట్లు ఇచ్చామని.. దాదాపుగా రెట్టింపు స్థాయిలో 195.59శాతం మేర రుణాలు ఇచ్చినట్టు పేర్కొంది.ఇక, ఎస్ఎల్బీసీ సమావేశంలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. లక్ష్యాల కంటే రుణాలు ఎక్కువ ఇవ్వడంపై ఆనందాన్ని వ్యక్తం చేసిన ఆయన.. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి 9 నెలల్లోనే వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలకు మించి సాధించింది.. ఇది 124.69% గా ఉందని చెప్పడానికి సంతోషకరంగా ఉందన్నారు. కొన్ని రంగాలకు సంబంధించి పనితీరు చాలా ప్రశంసనీయం. అయితే, కొన్ని రంగాలకు సంబంధించి గమనించిన అంశాలను బ్యాంకింగ్ రంగం దృష్టికి తీసుకెళ్తున్నట్టు పేర్కొన్నారు. విద్య, గృహ నిర్మాణ రంగాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాల స్థాయి కన్నా రుణాలు తక్కువగా ఉన్నాయి. విద్యారంగానికి కేవలం 42.91 శాతం, గృహనిర్మాణ రంగానికి 33.58 శాతం మాత్రమే రుణాలు ఇచ్చాయి.. సామాజిక - ఆర్థిక ప్రగతిలో ఈ రెండు రంగాలు అత్యంత కీలకమని.. బ్యాంకింగ్ రంగం ఈ రెండు రంగాల పట్ల మరింత సానుకూల ..మిగతా 2లో

హైదరాబాద్ కేంద్రంగానే లిక్కర్ స్కామ్

రిమాండ్ రిపోర్టులో ఈడీ

న్యూఢిల్లీ, మార్చి 10: మనీశ్ సిసోడియాను ఇవాళ కోర్టులో హాజరు పరిచిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆయనతో పాటు రిమాండ్ రిపోర్టును కోర్టుకు సమర్పించారు. 58 పేజీల రిమాండ్ రిపోర్టులో ఇప్పటి వరకు వెలుగులోకి రాని రాజకీయ, ఆర్థిక, నేరపూరిత వ్యవహారాలను ఈడీ బయటపెట్టడింది. లిక్కర్ స్కామ్ హైదరాబాద్ కేంద్రంగానే జరిగిందని ఈడీ పేర్కొంది. దినేష్ అరోరాను హైదరాబాద్‌కు పిలిపించిన సౌత్ గ్రూప్.. ఐటీసీ కోహినూర్‌లోనే కీలక చర్చలు, ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఎమ్మెల్సీ కవితకు, ఢిల్లీ సీఎం, డిప్యూటీ సీఎంతో అవగాహన ఉందని బుచ్చిబాబు చెప్పారని ఈడీ తెలిపింది.''2021 మార్చి 19, 20 తేదీల్లో విజయ్ నాయర్‌ని కవిత కలిశారు. మద్యం కేసులో రాజకీయ ఆర్థిక, నేరపూరిత అంశాలు ఉన్నాయి. కేజ్రీవాల్, సిసోడియా తరపున విజయ్ నాయర్ ..మిగతా 2లో

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 శాతం దొంగ ఓట్లే

2024 ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు నాంది

వారికి ఎలాంటి ఓటు వేయవద్దు

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

అమరావతి, మార్చి 10 (మనం న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా 30 శాతం దొంగ ఓట్లు చేర్చిందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆరోపించారు. సమాజంలో చీడ పురుగులకు గుణపాఠం చెప్పకపోతే వివేకానందరెడ్డిని చంపినట్టుగా ఇంకా రెచ్చిపోతారని దుయ్యబట్టారు. వివేకాను చంపి ఎన్ని విన్యాసాలు చేస్తున్నారో అంతా చూస్తున్నామని విమర్శించారు. వివేకానందరెడ్డిని చంపి ఊరందరి మీద వేసి, తప్పించుకోవటానికి ఎన్ని కోట్లైనా ఖర్చు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధపడుతూ చనిపోవడం కంటే, ఐక్యంగా పోరాడితే ఏమీ కాదనే విషయాన్ని పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లు గుర్తించాలన్నారు. వివేకా కేసులో కీలక విచారణ జరుగుతుంటే.. స్కిల్ డెవలప్మెంట్ తప్పుడు కేసులతో అసలు విషయాన్ని పక్కదోవ పట్టించే యత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు నాందిగా అభివర్ణించారు. పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యం ఓటు ..మిగతా 2లో

ఫ్లూతో మరణాలు

కర్ణాటక, హరియాణాలో ఇద్దరు మృతి..!



న్యూఢిల్లీ, మార్చి 10 : కరోనా మహమ్మారి నుంచి కోలుకుంటున్న వేళ.. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా వైరస్ వ్యాప్తి కలవరపెడుతోంది. గత రెండు, మూడు నెలలుగా ఈ ఫ్లూ కేసులు విపరీతంగా పెరుగుతుండగా తాజాగా మరణాలు కూడా నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. 'ఇన్‌ఫ్లుయెంజా ఏ' ఉప రకమైన 'హెచ్3ఎన్2' అనే వైరస్ కారణంగా ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు ..మిగతా 2లో

హెచ్3ఎన్2 అదుపులోనే ఉంది

ప్రజలు ఆందోళన చెందొద్దు

వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని

విశాఖపట్నం, మార్చి 10 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా హెచ్3ఎన్2 వైరస్ ఇప్పుడు ఆందోళనకు గురిచేస్తోంది.. పలు రాష్ట్రాల్లో ఈ కేసులు ఇప్పటికే వెలుగు చూశాయి.. ఆంధ్రప్రదేశ్‌లోనూ అక్కడక్కడ పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.. అయితే, హెచ్3ఎన్2 రాష్ట్రంలో అదుపులోనే ఉంది.. ప్రజలు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు మంత్రి విడదల రజనీ.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. జ్వరం తర్వాత కొద్దీ రోజులు పాడి దగ్గు వేధిస్తోంది.. వైరల్ జ్వరాలకు సాధారణ వైద్య సేవలు సరిపోతాయన్నారు.. ఇక, కేంద్రం మార్గదర్శకాలను అనుసరించి అన్నింటికి సిద్ధంగా ఉన్నామన్న ఆమె.. మందులు, ఆస్పత్రులను సిద్ధం చేశామన్నారు.. కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాం.. ఈ వైరల్ జ్వరాలు నియంత్రణలోకి వస్తున్నాయని పేర్కొన్నారు మంత్రి విడదల రజనీ. మరోవైపు అమరావతిలో మీడియాతో మాట్లాడిన డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వినోద్ కుమార్.. రాష్ట్ర వ్యాప్తంగా హెచ్3ఎన్2 వైరస్‌పై అవగాహన కల్పిస్తున్నాం.. ఈ వైరస్ గుంటూరు, విజయవాడ ప్రాంతాల్లో గతంలో ..మిగతా 2లో

మేం ఎలాంటి తప్పు చేయలేదు

సీబీఐ విచారణ వెనుక రాజకీయ కుట్రలు

కంచే చేను మేసిన చందంగా ఉంది

నా కోసం వివేకా ప్రచారం చేశారు

వివాహం కోసం పేరు మార్చుకున్నారు

వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 10 (మనం న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణ మూడోసారి ముగిసింది. దాదాపు 4 గంటలకు పైగా ఆయన్ను సీబీఐ అధికారులు ప్రశ్నించారు. విచారణ అనంతరం అవినాష్ మీడియాతో మాట్లాడారు. ''మళ్లీ పిలిచినప్పుడు విచారణకు రావాలని సీబీఐ అధికారులు చెప్పారు. విచారణ సందర్భంగా ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలని అడిగాం. రెండు, మూడుసార్లు అడిగినా స్పందించకపోవడంతో హైకోర్టుకు వెళ్లాం. కేసు విచారణ వెనక రాజకీయ కుట్రలున్నాయి. మేం ఎలాంటి తప్పు చేయలేదని కార్యకర్తలకు భరోసా ఇస్తున్నా. అధికారుల వద్ద ఉన్నందున ఇవాళ కోర్టులో జరిగిన విషయాలు నాకు తెలియదు. తప్పుడు ఆధారాలు సృష్టించి విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారని ..మిగతా 2లో

24 ఏళ్ల గరిష్టానికి ఇంధన డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 10: భారతదేశ ఇంధన డిమాండ్ 24 ఏళ్ల గరిష్టస్థాయికి చేరుకుంది. డిమాండ్ కు తగినట్లుగా ఫిబ్రవరిలో రోజుకు 5 శాతం కంటే ఎక్కువగా ఇంధన వినియోగం పెరిగి రోజుకు 4.82 మిలియన్ బ్యారెళ్లకు చేరుకున్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. ఇది వరసగా 15వ సంవత్సరం పెరుగుదలను సూచిస్తోంది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ ..మిగతా 2లో

రాష్ట్ర ప్రభుత్వ హామీలను ఉద్యోగులు నమ్మేస్థితిలో లేరు

ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు

అమరావతి, మార్చి 10 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో 26 జిల్లాల్లోని ఉద్యోగులూ తీవ్ర ఆందోళనతో ఉన్నారని ఏపీ ఐకాస అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వం ఇచ్చే హామీలను ఉద్యోగులు నమ్మేస్థితిలో లేరని చెప్పారు. విజయవాడలోని ఏపీ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కార్యాలయం వద్ద ఏపీ ఐకాస అమరావతి ఉద్యోగులు తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ గతంలో పేర్కొన్న విధంగా ఉద్యమ కార్యాచరణ ప్రకారమే ముందుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 20 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆందోళన కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర నాయకత్వం నచ్చజెప్పినా ఉద్యోగులు అంగీకరించడం లేదని.. తిరిగి తమపై ..మిగతా 2లో

కానిస్టేబుల్.. ఫిజికల్ ఈవెంట్స్ వాయిదా

అమరావతి, మార్చి 10 (మనం న్యూస్): ఏపీలో 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 14 నుంచి జరగాల్సిన ఫిజికల్ ఈవెంట్స్(పీఎంటీ/పీఈటీ) వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ ఈవెంట్స్ను వాయిదా వేస్తున్నట్టు పోలీస్ నియామక మండలి ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త తేదీలను తర్వాత ప్రకటించనున్నట్టు వెల్లడించింది. అభ్యర్థులకు కలిగిన ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొంది. తాజా అప్డేట్స్ కోసం తమ వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ ..మిగతా 2లో

అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండండి

సైన్యానికి కిమ్ ఆదేశాలు

ప్యాంగ్యాంగ్: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ నుంచి వచ్చే ప్రతిమాటా వార్త అవుతుంది. అలాగే ఆయన మాటలు, చేతలపై దక్షిణ కొరియా, అమెరికా వంటి దేశాలు ఓ కన్నేసి ఉంచుతాయి. ఇక ఇటీవల కిమ్ రాజ్యంలో యుద్ధం పదం ఎక్కువగా వినిపిస్తోంది. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ తాజాగా ఆయన తన సైన్యాన్ని ఆదేశించారు. తన కుమార్తెతో కలిసి సైనిక పరమైన డ్రిల్స్ పర్యవేక్షించిన సమయంలో ఈ వ్యాఖ్య చేశారు. అలాగే హాసాంగ్ యూనిట్ నుంచి ఒకేసారి ఆరు క్షిపణులను ప్రయోగించినట్లు ఉ.కొరియా మీడియా సంస్థ విడుదల చేసిన చిత్రాలను బట్టి తెలుస్తోంది. వారిద్దరూ కలిసి క్షిపణి ప్రయోగాలను వీక్షించారు.సైనిక డ్రిల్స్‌ను పర్యవేక్షిస్తోన్న ..మిగతా 2లో

మంచిమాట

పిరికి మాటలు మాట్లాడకండి. వినకండి. అవి మీ జీవిత గమనానికి ఆటంకాలవుతాయి.

శుభోదయం

స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో ఈడీ దూకుడు

నలుగురు నిందితుల అరెస్ట్

అమరావతి, మార్చి 10 (మనం న్యూస్): ఏపీలో స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఐడీతో పాటు సమాంతరంగా విచారణ చేస్తున్న ఈడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. మనీలాండరింగ్ పాల్పడిన నలుగురిని ఈడీ అరెస్టు చేసింది.ప్రభుత్వం నుండి కొల్లగొట్టిన రూ.370 కోట్లను విదేశీ కంపెనీలకు మళ్లించినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో సౌమ్యాద్రి శేఖర్ బోస్, వికాస్ కన్విల్కర్, సురేష్ గోయల్, ముకుల్ చంద్ర అగర్వాల్‌లను అరెస్ట్ చేశారు. విశాఖ స్పెషల్ కోర్టులో వీరిని ఈడీ హాజరుపర్చింది. ఆ నలుగురినీ విచారణ కోసం తమ కస్టడీకి ఇవ్వాల్సిందిగా కోర్టులో ఈడీ పిటిషన్ వేసింది. నలుగురికి జ్యుడిషియల్ రిమాండ్‌ను కోర్టు విధించింది. సీఐడీ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది.అరెస్టు చేసిన సీమెన్స్ మాజీ ఎండీ శేఖర్‌బోస్, డిజిటెక్ ..మిగతా 2లో

ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు

మదనపల్లిని జిల్లా కేంద్రంగా చేస్తాం

అవినీతికి నిలయంగా మారిన పెద్దిరెడ్డి కుటుంబం

మదనపల్లి టమాట మార్కెట్ యార్డ్‌ను దత్తత తీసుకుంటా

ఎమ్మెల్యే నవాజ్ భాష అవినీతిపైన ధ్వజం

మదనపల్లి బహిరంగ సభలో మాజీ మంత్రి నారా లోకేష్ 2

ముచ్చటగా మూడోసారి

చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ సరికొత్త చరిత్ర

బీజింగ్: చైనా అధ్యక్షుడిగా షీ జిన్‌పింగ్ సరికొత్త చరిత్ర లిఖించారు. ముచ్చటగా మూడోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టారు. మరో ఐదేళ్ల పాటు ..మిగతా 2లో

ప్రజాస్వామ్యం గురించి మాకు పాఠాలు చెప్పక్కర్లేదు

న్యూఢిల్లీ, మార్చి 10: కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛ లేదంటూ ఇటీవల న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన కథనంపై కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు. భారత్‌పై అబద్ధాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. న్యూయార్క్ టైమ్స్ కల్పితాలు, కట్టుకథలను భారతీయులు అనుమతించబోరని ఆయన స్పష్టం చేశారు. భారత్ విషయంలో ఆ పత్రిక తటస్థ వైఖరిని ఎప్పుడో వదిలేసిందన్నారు. దేశంలో పత్రికా స్వేచ్ఛ ఇతర ప్రాథమిక హక్కుల మాదిరిగా పవిత్రమైందని చెప్పారు. కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛపై న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన అభిప్రాయం పూర్తిగా కల్పితమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు అనురాగ్ ఠాకూర్ ట్విట్టర్లో పేర్కొన్నారు. నేడు యావత్ ప్రపంచం భారతదేశం వైపు చూస్తోందని, కానీ సదరు పత్రికకు కన్పించక పోవడం విడ్డూరంగా ఉందని అనుగాగ్ ఠాకూర్ అన్నారు. ఇలాంటి చవకబారు ఆరోపణలు చేయడం, అభిప్రాయాలను వ్యక్తం చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం ప్రధాని మోదీ నాయకత్వంలో స్ఫూర్తిదాయకమైన దేశంగా ముందుకు వెళుతోందన్నారు. భారతదేశంపై పగ పెంచుకుంటున్న కొన్ని విదేశీ మీడియా సంస్థలు.. ప్రధాని నరేంద్ర మోదీ, ప్రజాస్వామ్యం, బహుళత్వ సమాజం గురించి చాలా కాలం నుంచి అబద్ధాలను ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కేంద్ర మంత్రి ఆరోపించారు.

ఆ విషయంలో ఆస్ట్రేలియా పీఎం హామీ ఇచ్చారు: మోదీ

అహ్మదాబాద్, మార్చి 10: ఆస్ట్రేలియాలో భారతీయ సమాజం భద్రతపై ఆ దేశ ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్ హామీ ఇచ్చారని ప్రధాని మోదీ అన్నారు. ఈ మధ్యకాలంలో అక్కడ జరిగిన మతపరమైన దాడులను ఉద్దేశించి ఈ విధంగా స్పందించారు.'ఆస్ట్రేలియాలో మతపరమైన దాడుల గురించి వచ్చిన నివేదికలు చూశాను. వాటి గురించి ఆల్బనీస్‌కు వివరించాను. ఆస్ట్రేలియాలో ఉన్న భారతీయ సమాజం భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని ఆయన నాకు మాటిచ్చారు' అని మోదీ వెల్లడించారు. అలాగే ఇరు దేశాలకు చెందిన అంశాలపై చర్చించిన మోదీ, ఆల్మనీస్.. ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. 'భారత్, ఆస్ట్రేలియా.. క్వాడ్‌లో సభ్యులు. ఈ ఏడాది మేలో జరగనున్న సమావేశం కోసం ఆస్ట్రేలియా పీఎం నన్ను ఆహ్వానించారు. సెప్టెంబర్‌లో జరిగే జీ20(ఎ20) సమావేశానికి హాజరు కావాలని ఆయనకు వెల్లడించాను' అని ప్రధాని తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగం, ఖనిజ తవ్వకాలు వంటి అంశాల్లో సంబంధాలను మెరుగుపరచుకోవడం లక్ష్యంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. చైనా సైనిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇండో పసిఫిక్ ప్రాంతంలో పరిస్థితులపైనా ఇరువురు నేతలు సమీక్ష జరిపారు. గురువారం ఈ ఇద్దరు నేతలు బోర్డర్ – గావస్కర్ సిరీస్‌లో భాగంగా అహ్మదాబాద్లో జరుగుతోన్న నాలుగో టెస్టు మ్యాచ్‌ను వీక్షించారు. 75 ఏళ్ల ఇండో– ఆస్ట్రేలియా మైత్రి సంబరాల్లో భాగంగా మోదీ, ఆల్బనీస్ స్టేడియానికి వచ్చారు.

హైదరాబాద్ కేంద్రంగానే లిక్కర్ స్కామ్

(మొదటిపేజీ తరువాయి)

పనిచేశారని బుచ్చిబాబు చెప్పారు. ఇండోస్పిరిట్ కంపెనీలో 32 శాతం వాటాను అరుణ్ పిళ్లై పేరుతో కవిత కలిగి ఉన్నారు. కవితకు అనుకూలంగా మద్యం విధానంలో మార్పులు చేస్తే.. కొన్ని నిధులు ఆప్కు ఇవ్వడానికి అవగాహన కుదిరింది. ఇదే విషయాన్ని బుచ్చిబాబు తన వాంగ్మూలంలో తెలిపారు. 2021 జూన్‌లో హైదరాబాద్లోని ఐటీసీ కోహినూర్లో ఆరుణ్ పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్, దినేశ్ అరోరా హాజరయ్యారు. రూ.100 కోట్ల ముడుపులు ఎలా ఇవ్వాలి, హవాలా మార్గంలో ఢిల్లీకి ఎలా తరలించాలనే అంశాలపై భేటీలో చర్చించారు. తొలుత కోటి రూపాయలు ఢిల్లీలోని బెంగాలీ మార్కెట్లో ఉన్న హవాలా ఆపరేటర్ ద్వారా తీసుకున్నారు. సౌత్ గ్రూప్ ద్వారా దినేష్ అరోరానే రూ.31కోట్ల వరకు నగదు తీసుకున్నారు. ఈ నగదును ఆయన ఆప్ నేతలకు చేరవేశారు. కొత్త మద్యం విధానం రూపకల్పన జరుగుతున్న సమయంలోనే సిసోడియా 14 మొబైల్ ఫోన్లు మార్చారు. సీబీఐ దాడుల్లో వాటిలో రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మద్యం విధానం అధికారికంగా విడుదల చేయడానికి రెండు రోజుల ముందే.. బుచ్చిబాబుకి ఆ వివరాలు అందాయి. మద్యం విధానంలో కొన్ని భాగాలు బుచ్చిబాబు మొబైల్‌లో గుర్తించాం. మద్యం పాలసీలో 12 శాతం ప్రాఫిట్ ఉండేలా మార్చినట్టు.. దానిలో ఆప్ నేతలకు 6శాతం అందించాలని విజయ్ నాయర్ చెప్పినట్టు దినేష్ అరోరా కూడా ఒక స్టేట్‌మెంట్లో చెప్పారు. మద్యం వ్యవహారంపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విచారణ చేపట్టాలని కోరిన రోజే సిసోడియా ఒక మొబైల్ మార్చారు. ఇదే సందర్భంలో వేరొకరి పేర్లతో సిమ్ కార్డులు వినియోగించారు. దీనిలో ముడుపుల ద్వారా వచ్చినవి రూ.100 కోట్లు, ఇండోస్పిరిట్స్ లాభం ద్వారా రూ.192 కోట్లు దక్కించుకున్నారు. ముడుపుల విషయంలో సిసోడియా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. రూ.292.8 కోట్లు దక్కిన ఈ వ్యవహారంలో సిసోడియా కీలకంగా వ్యవహరించారు'' అని ఈడి రిమాండ్ రిపోర్టులో తెలిపింది.

ఫ్లూతో మరణాలు

కర్ణాటక, హరియాణాలో ఇద్దరు మృతి..!

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖకు చెందిన ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. హరియాణా, కర్ణాటకలో ఒక్కొక్కరు చొప్పున ఈ వైరస్ లక్షణాలతో మరణించినట్లు పేర్కొన్నాయి.అయితే, కర్ణాటకలో చోటుచేసుకున్న మరణాన్ని అధికారులు ధ్రువీకరించారు. హసన్ జిల్లాకు చెందిన 82 ఏళ్ల హీరే గౌడ హెచ్3ఎన్2 వైరస్ కారణంగా మార్చి 1న మృతిచెందినట్లు ఆ జిల్లా ఆరోగ్య అధికారి పీటీఐకి వెల్లడించారు. బాధితుడు ఫిబ్రవరి 24న ఆసుపత్రిలో చేరగా.. మార్చి 1న మరణించినట్లు తెలిపారు. అయితే, ఆయన శాంపిల్‌ను పరీక్ష చేయగా.. హెచ్3ఎన్2 వైరస్ నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. మృతుడు హీరే గౌడకు బీపీ, షుగర్ కూడా ఉన్నట్లు ఆరోగ్య అధికారి తెలిపారు. కాగా.. హరియాణాలో ఇన్‌ఫ్లుంజా మరణాన్ని మాత్రం ఇంకా ధ్రువీకరించలేదు.

ఫ్లూ లక్షణాలివే.. ఈ పనులు చేయొద్దు..!

కొవిడ్ తరహా లక్షణాలున్న ఈ ఇన్‌ఫ్లుయెంజా కేసులు ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా అనేక మంది శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, ఆసుపత్రిలో చేరికలకూ ఇది కారణమవుతోందని భారత వైద్య పరిశోధన మండలి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇటీవల వెల్లడించింది. అధికారిక గణాంకాల ప్రకారం.. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 90కి పైగా హెచ్3ఎన్2 కేసులు నమోదయ్యాయి. ఇన్‌ఫ్లుయెంజా మరో రకమైన హెచ్1ఎన్1 కేసులు కూడా నమోదైనట్లు సదరు వర్గాల సమాచారం.జ్వరం, తీవ్రమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గొంతునొప్పి, అలసట ఈ వైరస్ ప్రధాన లక్షణాలు. ఈ వైరస్ కారణంగా వచ్చిన జ్వరం 5–7 రోజుల్లో పూర్తిగా తగ్గిపోతున్నప్పటికీ.. దగ్గు మాత్రం సుమారు మూడు వారాల వరకు ఉంటోంది. దీని కారణంగా ఆసుపత్రిలో చేరికలు తక్కువగానే ఉంటున్నప్పటికీ.. జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

మార్చి చివరి నాటికి తగ్గుముఖం

ఇదిలా ఉంటే మార్చి చివర నాటికి సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా కేసులు తగ్గుతాయని కేంద్రం తెలిపింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివిధ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదు అవుతున్న సీజన్ ఇన్ ఫ్లుయెంజా కేసుల పరిస్థితిని ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్(ఐడీఎస్పీ) ద్వారా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. మార్చి చివరినాటికి కేసులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వైరస్ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ప్రాణాంతకంగా మారుతోందని, కర్ణాటక, హర్యానా రాష్ట్రాల్లో హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లూయెంజా వల్ల ఇద్దరు మరణించారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

లక్ష్యాల కంటే ఎక్కువ రుణాలు

(మొదటిపేజీ తరువాయి)

దృక్పథంతో, అనుకూల కార్యాచరణతో ముందడుగు వేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా 30.75 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశాం. ప్రభుత్వమే ఈ ఇళ్ల స్థలాలు సేకరించి, లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేసిందని.. ఈ ఏప్రిల్ నెలలో మరో 3 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించబోతున్నాం. వీటితో కలిపి దాదాపు 25 లక్షల ఇళ్లు నిర్మించబోతున్నామని వెల్లడించారు సీఎం జగన్.. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుంది. సిమెంటు, స్టీల్ సబ్సిడీ ధరలకు అందిస్తోంది.. వీటికి అదనంగా ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు రూ.35వేలు రుణం 3 శాతం వడ్డీతో అందించాలని బ్యాంకులతో చర్చించామన్నారు. ప్రభుత్వం ఈ రుణాలకు సంబంధించిన వడ్డీ చెల్లిస్తుంది. ఈ ఇళ్ల లబ్ధిదారులందరూ మహిళలే.. వారి పేరు మీద ఇళ్లపట్టాలు ఇచ్చాం. ఇందులో భాగంగా ఇంకా రుణాలు రాని వారికి కూడా ఈ రూ.35వేల రుణం మంజూరు చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణం ఊపందుకుంటే.. స్టీల్, సిమెంటు వినియోగం వల్ల గ్రామీణ ఆర్థిక రంగం అభివృద్ధికి గణనీయమైన ఊతమిస్తుందన్న సీఎం.. మొత్తం 30.75 లక్షల ఇళ్ల నిర్మాణం జరగబోతుంది. ఇలా కడుతున్న ఒక్కో ఇంటి మార్కెట్ విలువ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉండబోతోందని.. ఈ నేపథ్యంలో గృహనిర్మాణ రంగంలో బ్యాంకులు మరింత ఊతమివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇక వ్యవసాయ రంగం విషయానికొస్తే స్వల్పకాలిక పంట రుణాల విషయంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చూస్తే కేవలం 83.36శాతం మాత్రమే చేరుకున్నాం. దీనికి సంబంధించిన కారణాలపై దృష్టి పెట్టి ఎస్ఎల్బీసీ సరైన చర్యలు తీసుకోవాలని కోరారు.కౌలు రైతులకు రుణాలకు సంబంధించి డిసెంబర్ 2022 వరకు కేవలం 49.37 శాతం మాత్రమే వార్షిక లక్ష్యాన్ని సాధించాం. 1,63,811 మంది కౌలు రైతు ఖాతాలకు మాత్రమే క్రెడిట్ను పొడిగించారు. కౌలు రైతుల రుణాల లక్ష్యం రూ. 4,000 కోట్లు కాగా, మొదటి 9 నెలల్లో కేవలం రూ.1,126 కోట్లు మాత్రమే మంజూరుచేశారన్నారు సీఎం జగన్. కౌలు రైతులకు బ్యాంకులు మరింత బాసటగా నిలవాలి. రాష్ట్రంలో సాగు చేసే ప్రతి ఎకరా భూమి కూడా ఈ–క్రాపింగ్ చేస్తున్నాం. సాగు చేసే రైతు పేరు, వేసే విస్తీర్ణం, సాగు చేసిన పంట.. ఈ వివరాలన్నీకూడా డిజిటలైజేషన్ చేస్తున్నాం. విత్తనం నుంచి పంట విక్రయం దాకా తోడుగా నిలిచే ఆర్బీకే వ్యవస్థ రాష్ట్రంలో సమర్థవంతంగా పనిచేస్తోంది. ఈ ఆర్బీకేల ద్వారానే ఈ–క్రాపింగ్ సమర్థవంతంగా చేస్తున్నాం. డిజిటల్ రశీదులతోపాటు, ఫిజికల్ రశీదులు కూడా రైతులకు ఇస్తున్నాం. కౌలు రైతులకు కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా వైయస్సార్ రైతు భరోసా అందిస్తున్నాం. భూ యజమానుల హక్కులకు భంగం లేకుండా కౌలు చేసుకునేందుకు ఇరువురిమధ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు అవసరమైన పత్రాలను కూడా గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతున్నాం. అందువల్ల కౌలు రైతులకు రుణాల విషయంలో ఎలాంటి సందేహాలను బ్యాంకులు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. తమ వద్దనున్న డేటా ఆధారంగా కౌలు రైతులకు ఇచ్చే రుణాలను గణనీయంగా పెంచాలన్నారు. మహిళా స్వయంసహాయ సంఘాలకు ఇచ్చే రుణాలపై వడ్డీల విషయంలో బ్యాంకులు పునర్ పరిశీలన చేయాలి. మహిళలు దాచుకున్న డబ్బుపై కేవలం 4శాతం వడ్డీ ఇస్తున్నారు. కాని వారికిచ్చే రుణాలపై మాత్రం అధిక వడ్డీలు వేస్తున్నారు. ఈ విషయంలో బ్యాంకులు తగిన పరిశీలన చేసి తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చేలా చూడాలి. ఈ వడ్డీ రేట్లను పర్యవేక్షించడానికి.. అధికార్లు, బ్యాంకర్లు కలిసి సమావేశం కావాలి. ఇది చాలా ముఖ్యమైన అంశం. దాదాపు కోటిమందికి పైగా మహిళలు ఉన్న ఈ రంగంలో ఉన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా ఈ రంగంలో ఇప్పుడు ఎన్పీఏలు లేరు. వీరిపట్ల బ్యాంకులు ఉదారతతో ఉండాలి. సున్నావడ్డీ, చేయూత, ఆసరా వంటి పథకాల వల్ల నేడు ఆంధ్రప్రదేశ్లో స్వయం సంఘాల మహిళలు దేశానికే రోల్మోడల్గా నిలిచారని తెలిపారు సీఎం జగన్. చిరు వ్యాపారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారి అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని ప్రవేశపెట్టింది. రూ.10,000 చొప్పున రుణాలను అందిస్తూ.. వీటిపై వడ్డీ భారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. ఇప్పటివరకూ 25 లక్షల మంది రుణాలు పొందారు. వీరికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకింగ్ రంగం కూడా చక్కటి ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ఈ ఏడాది కూడా బ్యాంకర్లు అదే ఉత్సాహాన్ని కొనసాగించాలని కోరుతున్నాను. జగనన్న తోడు తదుపరి దశను 2023 జూలైలో ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా సిద్ధమవుతోంద న్నారు. దేశంలోనే అన్నిరాష్ట్రాల్లో కెల్లా అత్యధిక వృద్ధిరేటును సాధించామన్నారు ముఖ్యమంత్రి. రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం, దృఢమైన మౌలిక సదుపాయాల లభ్యత, నైపుణ్యం కలిగిన మానవశక్తి మరియు స్వాభావిక సహజ ప్రయోజనాల కారణంగా, మార్చి 3 మరియు 4 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. ఈ సదస్సు వేదికగా రాష్ట్రంలో పెట్టుబడులకు తమ కృతనిశ్చయాన్ని వ్యక్తంచేశారు. సదస్సు సందర్భంగా 352 ఎంవోయూలు కుదిరాయి. రూ. 13,05,663 కోట్లు పెట్టుబడులు, 6,03,223 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ పెట్టుబడులు పెట్టేందుకు రుణాలు లభ్యత అనేది చాలా ముఖ్యమైనది. అలాగే అనుబంధ యూనిట్లకు అవసరమైన మద్దతును కూడా బ్యాంకింగ్ రంగం అందిస్తుందని ఆశిస్తున్నాం అన్నారు. దీనికి సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు వస్తున్న పరిశ్రమలు తదితర అంశాలకు సంబంధించి సమాచారాన్ని బ్యాంకులకు అందిస్తారు. ఈ సమాచారం ఆధారంగా వారికి క్రెడిట్ సౌకర్యాన్ని కల్పించేందుకు బ్యాంకులు ముందుకురావాలి. ఎస్ఎల్బీసీ సమావేశాల్లో చర్చించుకున్న అంశాలన్నీ కూడా లాజికల్ ఎండ్‌కు రావాలని సూచించారు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 శాతం దొంగ ఓట్లే

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశానికి, రెండో ప్రాధాన్యం ఓటు పీడీఎఫ్‌కు వేయాలని కోరారు. వైకాపాకు ఎలాంటి ఓటు వేయొద్దని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పోటీలో లేకపోయినా మొదటి ప్రాధాన్యం, రెండో ప్రాధాన్యం ఓట్లను ఏపీటీఎఫ్, పీడీఎఫ్ అభ్యర్థులకు వేయాలన్నారు. తిరుపతిలో సుందరయ్య హౌసింగ్ కాలనీ 225 బూత్‌లో ఒకే ఇంటి చిరునామాలో 14బోగస్ ఓట్లున్నాయన్నారు. 223 పోలింగ్ బూత్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివిన వాళ్లందరికీ ఓటు హక్కు ఇచ్చేశారని తెలిపారు. వైకాపా కార్యాలయం అడ్రస్‌తో 34 ఓట్లు చేర్చారని మండిపడ్డారు. నిజమైన పట్టభద్రులు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటారో లేక నాశనం చేసుకుంటారో ఆలోచన చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.అభివృద్ధిలో పోటీపడిన ఆంధ్రప్రదేశ్ నేడు మనుగడ కోసం పోరాడాల్సి వస్తోందని.. భావితరాల భవిష్యత్తు కోసం సమష్టిగా పోరాడాల్సిన అవసరం అందరిపైనా ఉందని పిలుపునిచ్చారు చంద్రబాబు.. శాసన మండలిలో ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే వారికే ఓటేయాలన్నారు.. అవినీతి డబ్బుతో ఉపాధ్యాయ ఓట్లు కొనేందుకు సిద్ధమయ్యారు.. టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులు పోటీలో లేకున్నా పోయినా ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం హెచ్చరిస్తున్నా.. వైసీపీ అభ్యర్థులకు ఓటేస్తే, మీ జీవితాలకు మీరే ఉరితాళ్లు బిగించుకున్నట్లే నంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలయ్యాక మీ జీతాల్లో కోత పెట్టడంతో పాటు ఇతరత్రా అన్ని సౌకర్యాలు లేకుండా చేస్తారన్న ఆయన.. రాష్ట్రంలో ప్రైవేటు టీచర్లనూ గౌరవించేలా తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.. ఎందరో జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు నేడు గౌరవం లేకుండా పోయింది. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పతనమైపోయింది. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలిగే వ్యవస్థకు శ్రీకారం చుట్టి, పేదరికం లేని కుటుంబ స్థాపనే నా లక్ష్యంగా పేర్కొన్నారు చంద్రబాబు నాయుడు.

స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో ఈడీ దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ వికాస్ నాయక్, పీపీఎస్పీ ఐటీ స్కిల్స్ ప్రాజెక్ట్ సీఈవో ముకుల్ చంద్ర అగర్వాల్, ఎస్ఎస్ఆర్ అసోసియేట్స్ సురేష్ గోయల్‌లను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కోర్టులో హాజరుపరచగా, వారిని రిమాండ్‌కు తరలించారు. మరోవైపు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అర్జా శ్రీకాంత్‌పై కోట్లాది కోట్ల స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంపై క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ గురువారం విచారణ జరిపింది. కాగా, అప్పటి సిమెన్స్ ఇండస్ట్రియల్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ తన వాటా 10 శాతంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి మరింత డబ్బు పొందడానికి సాఫ్ట్‌వేర్ ఖర్చును పెంచడానికి ప్రాజెక్ట్ నివేదికను తారుమారు చేసిందని అధికారులు ఆరోపించారు.

హైకోర్టును ఆశ్రయించిన ఏపీ సీఐడీ

స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసులో సీఐడీ అరెస్టు చేసిన సీమెన్స్ మాజీ ఉద్యోగి జీవీఎస్ భాస్కర్ రిమాండ్ తిరస్కరణపై హైకోర్టులో సీఐడీ లంచ్ మోషన్ పిటిషన్ వేసింది. సీఐడీ తరపున అడిషినల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ఈ కేసులో కుట్ర ఉందని, భాస్కర్ అందులో భాగస్వామి అని పేర్కొన్నారు. పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. భాస్కర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించేందుకు సమయం కావాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరువురి వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. కేసు తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

మేం ఎలాంటి తప్పు చేయలేదు

(మొదటిపేజీ తరువాయి)

గతం లోనే చెప్పాను. కుట్రలకు ఉపయోగపడే స్టేట్మెం ట్లు మాత్రమే తీసుకుంటున్నారు. ఈ కేసుకు సంబంధించి కీలకమైన అంశాలను పక్కన పెట్టి చిన్నచిన్న విషయా లను ప్రస్తావిస్తూ పెద్దవి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కట్టుకథ అడ్డం పెట్టుకుని విచారణను ముందుకు తీసుకెళ్తున్నారు. సీబీఐ విచారణ కంచే చేను మేసిన చందంగా ఉంది'' అని అవినాష్ రెడ్డి ఆరోపించారు.

అవినాష్‌కు ఓటేయండని వివేకా ప్రచారం చేశారు

'ఎంపీ టికెట్ కోసమే ఈ హత్య జరిగిందని చేస్తున్న ఆరోపణలు వింటే నవ్వొస్తుంది. చనిపోయే ముందు రోజు కూడా మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలంలో 300 ఇళ్లలో వైఎస్ వివేకానందరెడ్డి ఇంటింటికీ ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రఘురాంరెడ్డి, ఎంపీ అభ్యర్థిగా అవినాష్‌కు ఓటేయండి అని ప్రచారం చేశారు. అక్కడి ప్రజలను పిలిచి విచారణ చేయొచ్చు.. కానీ అలా చేయలేదు. ఎమ్మెల్యే అభ్యర్థి రఘురాం రెడ్డిని పిలిచి విచారణ చేయొచ్చు. అలా చేయలేదు. ఎవరిదగ్గర ఎలాంటి స్టేట్మెంట్ తీసుకోలేదు. కేవలం వీళ్ల కుట్రలకు ఉపయోగపడే స్టేట్మెంట్స్ మాత్రమే తీసుకున్నారు. హత్యకు సంబంధంచిన నిజాలను వెలికితీయాలనే ఆలోచనే లేదు. కట్టుకథను అడ్డంపెట్టుకొని.. ఒక వ్యక్తిని టార్గెట్ చేసుకొని విచారణను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.

వివాహం కోసం పేరు మార్చుకున్నారు..

నా సోదరి సునీత నాపై ఎన్ని విమర్శలు చేసినా మౌనంగానే ఉన్నా. ఈ విషయంలో వైసీపీ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. మేం ఎలాంటి తప్పు చేయలేదని కార్యకర్తలకు ఇవాళ నేను భరోసా ఇస్తున్నా. వివేకా కుటుంబంలోనే అంతర్గతంగా విభేదాలు ఉన్నాయి. వారికి షేక్ షెహన్షా అనే అబ్బాయి కూడా ఉన్నాడు. భవిష్యత్తులో తన రాజకీయ వారసుడిగా షేక్ షెహన్షాను ప్రకటించాలని వివేకానందరెడ్డి దృఢంగా భావించారు. విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారనే దానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

అవన్నీ ఆయన రాసిన వీలునామా అనుకుంటా..

హత్య జరిగిన తర్వాత కొన్ని సీల్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు స్టేట్మెంట్‌లో వెల్లడించారు. తప్పకుండా అవి నోటరైజ్డ్ డాక్యుమెంట్లే.. అవి ఆయన రాసిన వీలునామా అని నేను అనుకుంటున్నాను. ఆయన రెండో భార్య, లేదా వారి అబ్బాయికి ఆయన ఆస్తులు ఇవ్వాలని అనుకోవడం జరిగి ఉండొచ్చు.ఇంతకాలం నేను మాట్లాడకపోవడానికి ఇవే కారణాలు తప్ప మరొకటి కాదు. దీని వెనక ఉన్న రాజకీయ కుట్రలను ఛేదిస్తాం. ఎంత దూరమైనా న్యాయపోరాటం చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నా'' అని అవినాష్ రెడ్డి తెలిపారు.

ఆ లేఖ ఎందుకు దాచారు?

గుండెపోటుతో చనిపోయారని నేను చెప్పలేదు..

వివేకా గుండెపోటుతో చనిపోయారని నేను చెప్పలేదు. అప్పుడు ప్రభుత్వంలో ఉన్న టీడీపీ అలా చిత్రీకరించింది. వివేకా కుటుంబసభ్యులు చెబితేనే నేను హత్య జరిగిన ప్రదేశానికి వెళ్లాను. అక్కడి పరిస్థితిని చూసి పోలీసులు, ఇతర కుటుంబసభ్యులు, ముఖ్యమైన నాయకులకు సమాచారం అందించాను. నేను ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకపోతే నాపై సందేహం వ్యక్తం చేయాల్సి ఉంటుంది. కానీ, నేను అలా చేయలేదు. నేను కచ్చితంగా బాధ్యతగానే వ్యవహరించాను. సమాచారం ఇవ్వడమే తప్పు అని అంటారని నేను ఊహించలేకపోయాను. ఈ కేసు విషయంలో నేను న్యాయపరంగానే ముందుకు వెళ్తాను'' అని అవినాష్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ హామీలను ఉద్యోగులు నమ్మేస్థితిలో లేరు

(మొదటిపేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని బొప్పరాజు అన్నారు. ప్రభుత్వం జీతాలే చెల్లించలేని పరిస్థితుల్లో ఉందని.. ఇలాంటి పరిస్థితుల్లో వెనక్కి తగ్గితే బకాయిలు ఇస్తుందనే నమ్మకం లేదని చెప్పారన్నారు. ఉద్యమాన్ని కొనసాగించాలని.. అవసరమైతే కార్యాచరణను తీవ్రతరం చేయాలనే సూచనను రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వ్యక్తమైందని ఆయన తెలిపారు .అందుకే ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈనెలాఖరులోపు చట్టబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

24 ఏళ్ల గరిష్టానికి ఇంధన డిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

అనాలిసిస్ సెల్ (పీపీఏసీ) డేటా.. భారత ఇంధన డిమాండ్ 24 ఏళ్ల గరిష్ఠమని పేర్కొంది. ఫిబ్రవరి నెలలో భారత దేశంలో పారిశ్రామిక కార్యకలాపాలు పెరగడంతో పాటు దేశీయ డిమాండ్ కాకుండా, రష్యా నుంచి చౌకగా ఇంధనం కొనుగోలు చేస్తుండటం కూడా ఇంధన డిమాండ్ పెరుగుదలకు కారణం అయింది. ప్రస్తుతం ఇండియా, రష్యా నుంచి ఎక్కువగా చమురు కొనుగోలు చేస్తోంది. డిస్కాంట్ ఇస్తుండటంతో భారత్ విరివిగా చౌకగా రష్యన్ క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటుంది. ఇండియా చమురు దిగుమతుల్లో సంప్రదాయ చమురు ఎగుమతిదారులుగా ఉన్న ఇరాక్, సౌదీ అరేబియాను తోసేసి రష్యా అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం 35 శాతం వాటాను రష్యా ఆక్రమించింది. ఫిబ్రవరిలో పెట్రోల్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 8.9 శాతం పెరిగి 2.8 మిలియన్ టన్నులకు చేరుకోగా, డీజిల్ వినియోగం 7.5 శాతం పెరిగి 6.98 మిలియన్ టన్నులకు చేరుకుంది.అదే సమయంలో, జెట్ ఇంధనం అమ్మక

అచ్చం నాయుడుకి ఘన స్వాగతం పలికిన జిల్లా తెలుగుదేశం నాయకులు

శింగనమల, (మనం న్యూస్): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకి జిల్లాకు వస్తున్న సందర్భంగా సింగనమల నియోజకవర్గం కల్లూరు దగ్గర అనంతపురం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు ముంటి మడుగు కేశవరెడ్డి అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కల్లూరు దగ్గర ఘన స్వాగతం పలకడం జరిగింది ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడుకి పూల బొకే శాలువాలతో సన్మానించి స్వాగతం పలకడము జరిగింది అనంతరం అనంతపురంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక సర్వసభ సమావేశంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు మాజీ మార్కెట్ డైరెక్టర్ మాసుల చంద్రమోహన్ సింగనమల పెద్ద నాగ ముని మాజీ ఎంపీటీసీ చంద్రాయుడు నిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి లోలూరు నారాయణస్వామి ఎస్సీ సెల్ నాయకులు డాల్ వీరనారాయణ పొండిపోగుల తరిమెల చిరంజీవి ఎర్రి స్వామి ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాస్ నాయక్ సుదర్శన్ నాయక్ చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత ఎస్ డి జి ఎస్ కళాశాల విద్యార్థిని.ఎంపిక

హిందూపురం, రూరల్ మార్చి 10 మనం న్యూస్: కళాశాల స్థానిక కళాశాలలో తృతీయ సంవత్సర బి బి పి విద్యార్థిని భావన శిబిరానికి జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్లు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళీధర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు తోటి విద్యార్థిని విద్యార్థులు సన్మానించారు. ఈ విద్యార్థిని ఈనెల 15వ తేదీ నుంచి 21వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నిర్వహించేత జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. కళాశాల కమిటీ అధ్యక్షులు రేవూరి చంద్ర మోహన్, కార్యదర్శి బైసాని రాంప్రసాద్, ప్రిన్సిపల్ ప్రసాద్, వాసి తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడు కి ఘన స్వాగతం పలికిన

సింగనమల ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ

శింగనమల (మనం న్యూస్): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకి జిల్లాకు వస్తున్న నియోజవర్గం నాయకులు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో కల్లూరు దగ్గర ఘన స్వాగతం పలకడం జరిగింది ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు పూల బొకే శాలువాలతో సన్మానించి స్వాగతం పలకడము జరిగింది అనంతరం అనంతపురంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక సర్వసభ సమావేశంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ సింగనమల ఇంచార్జ్ బండారు శ్రావణ శ్రీ పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో చిదానంద నాయుడు బిసి బాబు చితంభిరి దొర బోయ సత్తి రహీం తుల్లా అనిల్ బోయ సుధాకర్ అశోక్ కుమార్ ఎర్రి స్వామి మల్లికార్జున ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు తిప్పెరుద్ర స్వామి రతోస్చవం

బ్రహ్మసముద్రం, మార్చి.10.(మనం న్యూస్): బ్రాహ్మసముద్రం మండల పరిధిలోని ఎరడికెర గ్రామము నందు శ్రీ గురు.తిప్పే రుద్ర స్వామి రతొశ్చవం కన్నులపండుగగానిర్వహించ బడింది ,సుదూరప్రంతాలనుండి భక్తులువేలాది సంఖ్యలోపాల్గొని స్వామివారికిఫల పుష్ప. తాంబూలాలని సమర్పించుకుని స్వామి వారికిపాత్రులయ్యారు.వివిధ రకాల.పూలతో రథాన్నిఅలంకరి చివేషేశ భక్తుల నడుమ రథాన్ని లాగారుస్వామివారి ఆలయంలో.భక్తుల సౌకర్యర్థం అన్నదానం నిర్వహించారు. బ్రాహ్మ సముద్రం యస్ ఐ పరు శూ రాముడు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గట్టి బందో బస్తు నిర్వహించారు.

జిల్లా వాల్మీకి విద్యాభివృద్ధి సంఘం అధ్యక్షుడిగా బి. రాంప్రసాద్ ఎన్నిక

బళ్ళారి, మార్చి10మనం ప్రతినిధి: బళ్లారి జిల్లా వాల్మీకి విద్యాభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షుడిగా బి రాంప్రసాద్ ఎన్నికయ్యారు. ప్రతిష్టాత్మకంగా జిల్లాలో జరిగిన వాల్మీకి సంఘం పదాధికారుల ఎన్నికల్లో, జిల్లా అధ్యక్షుడిగా బి రామప్రసాద్, ఉపాధ్యక్షుడిగా, బి ఆర్ ఎల్ శీన, ప్రధాన కార్యదర్శిగా జయరాం, కోశాధికారిగా పరశురాముడు, సహ కార్యదర్శిగా గౌరయ్య, డైరెక్టర్లుగా హెచ్ రాము, విఎన్ శ్రీనాథ్, డి నాగరాజ్ గాదిలింగప్ప, భీమన్న, సత్యనారాయణ, వీకే బసప్ప కరెప్ప, రుద్రప్ప రఘునందన్ వెంకటస్వామి సిద్దయ్య, సత్యనారాయణ గోపాల రామన్నలుఎంపికయ్యారు.ఈ సందర్భంగాగురువారం రాత్రి,బళ్లారి గ్రామీణ విభాగం ఎమ్మెల్యే, బి నాగేంద్ర, నూతన అధ్యక్షుడు బి రాంప్రసాద్ ను శాలువా, మైసూర్ పేటలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాంప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలోని వాల్మీకుల సంక్షేమానికి శక్తికి మించి శ్రమిస్తానని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ కరెస్పాండెంట్ శివారెడ్డిపై

కేసులు నమోదు చేయండి..

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం మార్చి 10 మనం న్యూస్: పట్టణంలోని సుదర్శన్ కాంప్లెక్స్ లో గల యూనియన్ బ్యాంకులో బ్యాంకు కరెస్పాండెంట్ గా పనిచేస్తున్న శివారెడ్డి పై కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ కు సమాచారం అందించి, బ్యాంకు మేనేజర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కొన్ని రోజుల కిందట రూరల్ పరిధిలోని రేగాటిపల్లిలోని 26 డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన దాదాపు ఒక కోటి రూపాయలకు పైగా స్వాహా కావ డంవిష యంపై శుక్రవారం నేరుగా ఎమ్మెల్యే బ్యాంకుకు చేరుకొని మేనేజర్ తో జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు మేనేజర్ తో ఈ స్వాహా విషయంపై పలు అంశాలపై వారు చర్చించారు. ఇంత పెద్ద మొత్తము రెండు సంవత్సరాలుగా మీ బ్యాంకులో ఎందుకు జమ కాలేకపోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఆడిట్ కూడా ఆస్కారం లేని విధంగా ఎలా జరిగిందని వారు ప్రశ్నించారు. అనంతరం రీజినల్ మేనేజర్ కు వెనివెంటనే ఈ మోసపూరిత అంశాన్ని తెలిపి డ్వాక్రా మహిళల కు న్యాయం చేయాలని వారు మేనేజర్ కు సూచించారు. తదుపరి డ్వాక్రా మహిళలచే వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదును అందజేశారు. డ్వాక్రా మహిళలకు న్యాయం జరిగేంత వరకు తాను పోరాడతానని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉంది అన్న విషయాన్ని కూడా త్వరలోనే తెలుసుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యే స్పందనకు డ్వాక్రా గ్రూప్ మహిళలందరూ కూడా కృతజ్ఞతలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రేగాటిపల్లి సర్పంచ్ సురేష్ రెడ్డి, వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, డ్వాక్రా గ్రూపు బాధితులు పాల్గొన్నారు.

ఆత్మ సాక్షిగా సేవలు అందిస్తా

- మనసారా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆశీర్వదించండి

- సీమ పట్టభద్రుల అభ్యర్థి సోమగౌని కృష్ణమూర్తి

అనంతపురం, మార్చి 10 మనం న్యూస్ : పదవులు కావాలనే ఆశతో కాదు..మీరు అవకాశం ఇస్తే ఆత్మ సాక్షిగా సేవలు అందచేస్తాను. మీ వాడిగా నన్ను భావించి మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఆదరించాలని సీమ ఎమ్మెల్సి స్వతంత్ర అభ్యర్థి సోమగౌని కృష్ణమూర్తి కోరారు.ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ విద్యారంగం ద్వారా విద్యార్థుల అభ్యున్నతికి, విద్యాసమస్యల పరిష్కారానికి పాటు పడాలనేది నా లక్ష్యం. అదే విధంగా నిరుద్యోగులకు అండగా నిలిచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం శ్రమిస్తామన్నారు. నాలోని స్ఫూర్తిని గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా చేయూత నివ్వాలని సోమగౌని కృష్ణమూర్తి అన్నారు.అన్నింటికీ డబ్బు పరిష్కారం కాదని మేధావులు చెపుతున్నా సూత్రం తనలో.ధైర్యం నింపిందన్నారు. అదే ధైర్యంతో డబ్బులు లేకున్నా ఖర్చుతో కూడుకున్న ఎన్నికల రంగంలో దిగి మేధావులు అయిన పట్టభద్రుల ఆశీస్సుల కోసం ఎంతో నమ్మకంతో ఎదురుచూస్తున్నాను. ఇదివరకు ఉన్నంతలో పేదల విద్యాభివృద్ధికి కృషిచేశామని వివరించారు. సమాజం పట్ల బాధ్యత గలవారిని, సేవా స్ఫూర్తి గలవారికి గుర్తించే మేధావులు, పట్ట భద్రులపై గల అపారమైన నమ్మకం ఉందన్నారు. అదే నమ్మకంతో ఆత్మవిశ్వాసంతో ఎన్నికల రణరంగంలో నిలిచానని సోమగౌని కృష్ణమూర్తి అన్నారు. విద్యాభి వృద్ధితోనే చక్కటి సమాజం రూపు దిద్దుకుంటుంది. యువత సరైన పంథాతో ముందుకు సాగితే నవసమాజ నిర్మాణం సాధ్యమని నమ్మిన వారిలో నేను ఒకడినన్నారు. అందుచేతనే గత 25 సంవత్సరాలుగా విద్యాభి వృద్ధికి శక్తి వంచన లేకుండా పాటుపడ్డానని అన్నారు. ఇందులో భాగంగా పేద విద్యార్థులు చదువులో ఎదిగే విధంగా అనేక సేవాకార్యక్రమాలు చేపట్టి వాటిని విజయవంతం చేశామని తెలిపారు. ఇందులో భాగంగా నిరుపేద విద్యార్థులకు కళాశాల, హాస్టల్ ఫీజులు చెల్లించడం జరిగిం దన్నారు. ఎలాంటి వారిని అన్ని విధాలుగా ఆదుకుని ప్రయోజకులను చేసేందుకు కంకణం కట్టుకుని పని చేశామని తెలిపారు. బాబా సాహెబ్ స్ఫూర్తితో వందలాది మంది విద్యార్థులకు తన బాధ్యతగా ఉచిత విద్యను అందించామని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు గణితంలో ఉచిత శిక్షణను ఇచ్చి ఆ సబ్జెక్ట్ పట్ల వాటిలో గల భయాన్ని తొలగించి ఆత్మ.విశ్వాసం నింపి ఉన్నత భవిష్యత్ ను ఇవ్వగలిగామన్నారు. అదే విధంగా వేసవి సెలవుల్లో ఇంగ్లీష్ గ్రామర్ తరగతులు ఉచితంగా నిర్వహించి పేద విద్యార్థులకు ఆంగ్లం పట్ల ఉన్న భయాన్ని తొలగించి భాషలో పట్టు సాధించే విధంగా వారిని తీర్చి దిద్ది ఆత్మ సంతృప్తి పొందానని తెలిపారు. తాము ఆదరించి ప్రోత్స హించిన విద్యార్థులు ఎందరో నేడు ఉన్నత ఉద్యోగాలు పొందడాన్ని తాము గర్వంగా భావిస్తున్నామని తెలిపారు.కేవలం విద్యాభి వృద్ధితోనే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని భావించిన తనకు పట్టభద్రుల అండగా నిలబడితే మరింత విస్తృతంగా విద్యారంగంలో శక్తికి మించి సేవలు అందచే స్తామన్నారు. గత 25 సంవత్సరాలుగా రాష్ట్ర స్టడీ సెంటర్, కోచింగ్ సెంటర్ యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శిగా ,జిల్లా స్టడీ సెంటర్,కోచింగ్ సెంటర్ అధ్యక్షునిగా, జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్య సంఘం అధ్యక్షులుగా ఉండడంతో పేద విద్యార్థుల కష్ట నష్టాలు తెలుసుకుని వారికి పూర్తిగా అండగా నిలిచానని వివరించారు. ఓటర్లు తమ సేవలను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించిన పక్షంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా సిపి ఎస్ రద్దు లాంటి సున్నితమైన సమస్యను అందరి మద్దతుతో పరిష్కరించ గలననే ధృఢ విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, డిగ్రీ కలిగిన ప్రతి యువకునికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ కోసం కృషి చేస్తామన్నారు. ప్రస్తుత సమాజంలో నైతికత బ్రతికే ఉందనే గట్టి విశ్వాసం ఉందని, నిజాయితీ గా ఆలోచించి తనకు ఓటు వేస్తారని నమ్మకం తనను ముందుకు నడిపిస్తోందని తెలిపారు.మూడు జిల్లాల్లో పర్యటించి పట్టభద్రులు, మేధావులను కలసి మద్దతు కోరానని అందరూ భరోసా ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు.ఈనెల 13 న జరిగే ఓటింగ్ లో తనకు ఓటు వేసి బలపరచిన పక్షంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మూడు జిల్లాలలో విస్తృతంగా పర్యటించామని మిత్రులు, శ్రేయోభిలాషులు వేలాది మంది తమకు హామీ ఇచ్చిన విధంగా చేసిన సేవలకు గుర్తింపుగా గణనీయంగా తనకు ఓట్లు వేసి గెలిపిస్తారనే అశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఒక్క అవకాశం ఇస్తే.. ఉద్యోగా నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా...

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కొత్తూరు లక్ష్మీనారాయణ..

గార్లదిన్నె మనం న్యూస్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే శాసనమండలిలో ఉద్యోగ నిరుద్యోగుల వాని వినిపించి వారి సమస్యలు పరిష్కరిస్తాననిపశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కొత్తూరు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రాయలసీమ సమస్యలను శాసనమండలిలో చర్చిస్తానని పట్టభద్రులందరూ తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా తనకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి తన గెలుపునకు కృషి చేసిన బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జి కుమారి మాయావతి గారికి, జాతీయ కోఆర్డినేటర్ ఆకాశ్ ఆనంద్ గారికి, దక్షిణ భారతదేశ కోఆర్డినేటర్ రాంజీ గౌతమ్ గారికి, రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి గారికి, ఉపాధ్యక్షులు గౌతమ్ గారికి, రాష్ట్ర కోఆర్డినేటర్ మల్లెకల్ గారికి, జిల్లా అధ్యక్షుడు గద్దల నాగభూషణం గారికి, జిల్లా ఇన్చార్జ్ తిరుమలయ్య గారికి, తనకు సహకరించి అండగా నిలిచిన బహుజన్ సమాజ్ పార్టీ అనంతపురం, కర్నూల్, కడప జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఎంఈఓ ఓబులపతి.

బ్రాహ్మసముద్రం మార్చి.10,(మనం న్యూస్): బ్రహ్మసముద్రం మండల పరిధిలోని నంజాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతిని ఎంఈఓ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది, ఎంఈఓ ఓబులపతి ప్రసంగిస్తూ భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలేని ఆమె మొట్టమొదటిసారిగా పాఠశాలలు ప్రారంభించిన సంఘసంస్కర్తని, నిన్న వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని రచయిత్రిగా పేరు తెచ్చుకున్నా రని. ఆమె పోరాటాల గురించి విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పొన్నూరు స్వామి రామాంజనేయులు ఆయా నల్లగా గోపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నేటితో ముగిసిన దీని ఇస్తేమా

రాయదుర్గం, మనం న్యూస్: పట్టణంలోని బళ్ళారి రోడ్ నందు గల నేషనల్ ఫంక్షన్ హాల్ పక్కన మూడు రోజుల పాటు స్థానిక ముస్లిం సోదరులు దీని ఇస్తేమా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముప్తి, జైద్ సాబ్, ముప్తి మక్సిద్ధాళం, మౌలానా, రషీద్ ఆలం, ముప్తి, అస్లంసాబ్, హాఫీజ్, మంజూర్ సాబ్, ముప్తి, అబ్దుల్, వహాబ్ సాబ్ హాజరయ్యారు. ఇందులో భాగంగా నే ఈ కార్యక్రమానికి పలు చోట్ల నుండి ముస్లిం పెద్దలు పెద్దఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా మూడు జిల్లాల నుండి రెండు రోజుల పాటు జరిగిన ₹'ఇస్తేమా'₹ లో భాగంగా మత పెద్దలు ముస్లిం మతంలో పాటించాల్సిన నియమ నిబంధనలు పై అవగాహన కల్పించారు.నేడు ఆఖరి రోజు కావడం తో ఈ కార్యక్రమానికి ప్రభుత్వ కాపు రామచంద్రారెడ్డి సందర్శించి ముస్లిం సోదరులతో కలసి ఇస్తే మా కార్యక్రమంలో వారితో కాసేపు గడిపారు.ఈ నేపథ్యంలో ముస్లిం సోదరులకు అల్లాహ్ మనకు ప్రసాదిం చినటువంటి జీవితం,మన 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం' గారి అడుగుజాడల్లో నడిచినప్పుడే జీవితం దన్యమవుతుందని పలువురు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నే ప్రతిరోజు ఐదు పూటలా నమాజ్, రంజాన్ నెలలో రోజాలు మరియు పేదవారికి జకాత్, ధనవంతుడు హజ్ (మక్కా యాత్రకు) ఈ ఆధ్యాత్మిక సదస్సు రాత్రి మగ్రిబ్ నమాజ్ అనంతరం ప్రత్యేక దువా తర్వాత ముగిసింది. స్థానిక ముస్లిం పెద్దల ఆదేశాల మేరకు రాయదుర్గం వారి బాధ్యతలో భాగంగా పార్కింగ్ మరియు నీళ్ల సప్లై 'జామియా మస్జిద్' యువకుల తరపున అందరికీ పళ్ళు జ్యూస్ అన్ని విధాలా సదుపాయాలు కల్పించారు.వివిధ మసీదుల వారికి అప్పజెప్పిన పనులు వారు కర్తవ్యం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి భాషా భాయ్, ఇస్మాయిల్ బై, హాఫీజ్, ముస్తాక్, హబీబ్, జాకీర్, మాస్టర్ దాదు, మున్నా, జెసిబి రహమతుల్లా, ముస్తఫా, ఖాజీ సైపుల్ల సాబ్,26 వ వార్డు కౌన్సిలర్ అఫ్గాన్ ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాలలో అన్ని సదుపాయాలు పక్కాగా ఉండాలి..

జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్

ధర్మవరం మార్చి 10 మనం న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 13వ తేదీన నిర్వహించల్సిన వాటికి సంబంధించిన ఎన్నికల కేంద్రాలను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎన్నికల కేంద్రాలైన జడ్పీ గరల్స్ హై స్కూల్, గరల్స్ జూనియర్ కాలేజ్, నెహ్రూ నగర్ మున్సిపల్ హై స్కూల్ కేంద్రాలను వారు పరిశీలిస్తూ, అక్కడ ఉన్నటువంటి సదుపాయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల కేంద్రాల నియమావళి ప్రకారం అన్ని సదుపాయాలు ఉండేటట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకుంటూ ఎన్నికలు విజయవంతం అయ్యేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఎన్నికల కేంద్రంలోనూ ఫర్నిచర్ తో పాటు బాత్రూములు, తాగునీటి వ్యవస్థ, విద్యుత్ వ్యవస్థ తదితర సదుపాయాలను ముందస్తు రోజునే పూర్తి చేయాలని అధికారులను వారు ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవలసిన బాధ్యత ఆయా సంబంధిత అధికారులు దేనని వారు సూచించారు. అనంతరం రామగిరి మండలానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తిప్పే నాయక్, తహసిల్దార్ యోగేశ్వరి దేవి, సెక్రారియల్ అధికారి చెన్న వీరస్వామి, ఎలక్షన్ డ్యూటీ అనిల్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

భారీ మొత్తంలో కర్ణాటక మద్యం స్వాధీనం

సోమందేపల్లి. మనం న్యూస్: మండల పరిధిలోని 44 వ జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద పెద్ద మొత్తంలో కర్ణాటక మద్యం తరలిస్తున్న రెండు వాహనాలను శుక్రవారం పట్టుకున్నట్లు పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ,స్థానిక ఎస్సై విజయ్ కుమార్ తెలియజేశారు. వారు తెలియజేసిన వివరాల మేరకు కదిరి ప్రాంతానికి చెందిన పవన్ కుమార్, సల్మా ,శంకరప్ప అనువారు కర్ణాటక రాష్ట్రంలోని బాగేపల్లి తాలూకాకు చెందిన చేలూరు గ్రామ బ్రాందీ షాప్ నుండి సుమారు 110మద్యం బాక్సులనుటాటా ఇండికా ,బులెరా వాహనాల ద్వారా తరలిస్తుండగా మార్గమధ్యంలో పట్టుకున్నారని వీటి విలువ సుమారు మూడు లక్షల అరవై నాలుగు వేల రూపాయలు ఉంటుందన్నారు. బులెరా వాహన డ్రైవర్ అర్జున్ తప్పించుకున్నాడని మిగిలిన వారిని అరెస్టు చేశామని వీరిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. చాకచక్యంతో పెద్ద మొత్తంలో కర్ణాటక మద్యం ను తరలిస్తున్న ముఠాను పట్టుకున్న సోమందేపల్లె పోలీస్ సిబ్బందిని పెనుకొండ సిఐ కరుణాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మురళి హెడ్ కానిస్టేబుల్స్ ఆదినారాయణ, సుధాకర్, పోలీసులు రంగనాయకులు ,జగన్, నరేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఓ శకుంతల

నల్లచెరువు, మర్చి 10 మనం న్యూస్: నల్లచెరువు మండలం లో శుక్రవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఆల్బెండజోల్ అనేది నులిపురుగుల నివారణ ఔషధంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆయా పాఠశాలలు ప్రధానోపాధ్యాయులకు, అంగనవాడి సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నాగార్జున రెడ్డి , మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది రెండు మార్లు మార్చి నెలలో ఒకసారి, సెప్టెంబర్ నెలలో మరోసారి ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుంది అని , అదేవిధంగా ఈ నెల 14 తేదిన ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆయా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఇవ్వడం జరుగుతుంది. 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర, ఆపై పిల్లలకు పూర్తి మాత్ర వేయడం జరుగుతుందని అన్నారు. ఈనెల 14న ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. నులిపురుగుల వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి వైద్యాధికారి వివరించారు.ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకుఅందించడంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి సహకారం అందించి జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున్ రెడ్డి , ఎంఈఓ తిరుపాల్ నాయక్ , మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చెన్నేకొత్తపల్లి మార్చి 10 మనం న్యూస్: స్థానిక మండల కేంద్రము చింతవనము నందు టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవం మరియు చిరుధాన్యాల సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసూన విచ్చేశారు. టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకురాలు మేరీ మాట్లాడుతూ..... మహిళల న్యాయకత్వం వైపు నడవాలని మహిళలకు సూచించారు. డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిస్థితి గురించి ఆడపిల్లల పుట్టుక గురించి ఎన్ని చట్టాలు ఈ కార్యక్రమంలో విస్తార్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఆశా, చెన్నేకొత్తపల్లి, రామగిరి, పెనుకొండ ,కనగానపల్లి, రోద్దం సోమందేపల్లి మండలాల టింబక్టు కలెక్టివ్ మహాశక్తి సమైక్య, ప్రతిభ, ధరణి, గ్రామ సిరికో ఆర్డినేటర్లు మేనేజర్లు, డైరెక్టర్లు ,సీఈవోలు, ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, టింబక్టు కలెక్టివ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మామిల్లమ్మ ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజలో బొల్లినేని

శ్రీకాళహస్తి, మార్చి 10, మనం న్యూస్ ప్రతినిధి:శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలో పిల్ల మేడు పంచాయతీలో చేరిన మామిడి గుంట గ్రామంలో వున్న శ్రీ వీరభద్ర స్వామి, మామిల్లమ్మ మామిడి చెట్టు దేవత ప్రహరీ గోడ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ప్రజాసేవకులు,రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లి నేని జగన్నాథం నాయుడు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి, ప్రహరీ గోడ నిర్మాణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మామిడి గుంట గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో హరీష్ భాలయోగి...

రామకుప్పం, మార్చి 10 మనం న్యూస్ : రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో టి. డి. పి నేతలతో శుక్రవారం మాజీ పార్లమెంట్ స్పీకర్ భాలయోగి తనయుడు హరీష్ పాల్గొన్నారు పట్టభద్రుల ఎన్నికల్లో టి. డి. పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచెర్ల శ్రీకాంత్ కిమొదటి(1) ప్రాదాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు వై. సి. పి జగన్మోహనన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు పనుల్లోజాప్యంగా జరుగుతుందని 3సంవత్సరాల్లో అభివృద్ధి చేయడ లో శూన్యమని టి. డి. పి పై తప్పుడు ప్రచారం చేయడం కేసులు బానాయి ంచడం ప్రజలు గమనిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మునస్వామి మండల టి. డి. పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి ప్రాధానకార్యాదర్శి నరసింహులు క్లస్టర్ ఇంచార్జీలు మహ్మద్ రఫి గంట్లగౌడు రామమూర్తి పి. వి. సీతాపతి గజేంద్ర టి. వి రవి మునిరెడ్డి యువత అధ్యక్షుడు విశ్వనాత్ మనోహర్ వెంకటాచలం రామకృష్ణప్ప నేతలు ఏ. జి. గంట్లరెడ్డి కోదండరెడ్డి బి. ఎస్ సలాం సత్య సుబ్రహ్మణ్యం శ్రీనివాసులు మురళి రఘు ఆదిల్ మంజునాథ్ చలపతి మునిరత్నం అవినాష్ మోహన్ బాబు రాజశేఖర్ హపీజ్ తదితర్లు పాల్గొన్నారు.

రహదారులపై నిర్మాణ వ్యర్థాలను వేస్తే చర్యలు తప్పవు

- కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్, మార్చి 10, మనం న్యూస్ : తిరుపతి నగరంలోని రహదారూ పైన, రహదారుల ప్రక్కన భవన నిర్మాణ వ్యర్థాలను వేస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి గెస్ట్ లైన్ ప్రక్కన వెలుతున్న అన్నమయ్య మార్గ్ లో కొంతమంది భవన వ్యర్థాలను గుట్టలుగా పోసి వుండడాన్ని శుక్రవారం పరిశీలిస్తూ మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్లానింగ్ సిబ్బంది ఇలాంటి వాటిపై తీవ్రంగా స్పందించి సంబంధిత వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిపై నిఘా పెట్టి తగు చర్యలు చేపట్టి చట్ట పరిధి మేరకు భారీ స్థాయిలో అపరాధ రుసుము విధించాలన్నారు. అవసరమున్న చోట ఫెన్సింగ్ వేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని, రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తా చేదారంలాంటివి వేస్తే తగు చర్యలు తీసుకుంటామనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వ్యర్థాలను రహదారులపై వేసే వాహనాల పోటోలను మునిసిపల్ సిబ్బందికి పంపించేలా చూడాలని ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ అంజలి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, ఎస్.ఈ తిరుమాలిక మోహన్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ షణ్ముగం పాల్గొన్నారు.

కుప్పంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

కుప్పం, మార్చి 10, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీలో శుక్రవారంవాలీబాల్ టోర్నమెంటును మోడల్ కాలనీ యువత ప్రారంభించారు.మూడు రోజులపాటు జరిగే టోర్నమెంటుకు కుప్పంతో పాటుచుట్టుపక్కల ప్రాంతాల నుండి వాలీబాల్ ఆడటానికి అనేకటీంలు తరలివచ్చారు. మొదటి బహుమతి 15, 678, రెండవబహుమతి 10, 101 మూడవ బహుమతి 5112 రూపాయలుగానిర్వాహకులు ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలనుప్రోత్సహించడానికి ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని మోడల్కాలనీ యువకులు తెలియచేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్స్ ఎమ్మెల్సీ భరత్ చేతుల మీదుగా అందజేత

కుప్పం, మార్చి 10, మనం న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ కింద గుడిపల్లి మండలం ఎమ్మెల్సీ భరత్ చేతుల మీదుగా నవీన్ కురెండు లక్షలు అందజేశారు మరియు కుప్పిగానిపల్లి పంచాయతీ కోట చంబగిరి గ్రామం మునిరాజ్ సీఎం రిలీఫ్ ఫండ్ లక్ష ఎనభై వేలు మండల కో కన్వీనర్ రామ్మూర్తి మండల ప్రచార కార్యదర్శి వెంకటాచలం,సర్పంచ్ చెన్రాయిల్,ఏం సి డైరెక్టర్ స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఎమ్మెల్సీ భరత్ కు మునిరాజు,నవీన్ అభినందన తెలిపినారు.

వేద విద్యను ప్రణాళికాబద్ధం చేసి అమలుకు చర్యలు

- వర్శిటీలో వేద, ఆగమ, పౌరోహిత్య హెరిటేజ్ కారిడార్లు ఏర్పాటు

- దైవత్వం ఉట్టిపడేలా ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి

- టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డి

తిరుపతి (టీటీడీ), మార్చి 10, మనం న్యూస్: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ప్రకారం వేదవిద్యను ప్రణాళికాబద్ధం చేసి అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల కార్యాలయంలో ఈవో శుక్రవారం వేద వర్సిటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ వేదవర్సిటీలో అడుగడుగునా దైవత్వం ఉట్టిపడేలా ప్రాంగణాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. వర్సిటీ ప్రాంగణంలో వేదిక్ హెరిటేజ్ కారిడార్, ఆగమ, పౌరోహిత్య హెరిటేజ్ కారిడార్లు ఏర్పాటుచేసి ఇందులో వేదాలు, ఆగమాలు, పౌరోహిత్యం తదితర విషయాలపై సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలన్నారు. వర్సిటీ పచ్చదనం, పరిశుభ్రతతో అలరారే విధంగా అధ్యాపకులు, విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. హాస్టల్లో దిట్టం ప్రకారం తయారుచేసే భోజనం పూర్తి నాణ్యతగా ఉండేలా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.బ్రాడ్ కాస్టింగ్ ద్వారా నిత్యం వేదమంత్రాలు వినిపించేలా వర్సిటీ ప్రాంగణంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠ్యాంశాలకు సంబంధించి మరింత ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నిత్య అనుష్ఠానం కోసం ప్రత్యేకంగా వేదికతో కూడిన సభాస్థలి ఏర్పాటు చేయాల న్నారు. వేదాల రికార్డింగ్ కోసం వేద రికార్డింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేదాల సారాన్ని భవిష్యత్తు తరానికి అందించేందుకు మరింత లోతుగా పరిశోధనలు చేయాలని సూచించారు. విద్యార్థులకు సాంప్రదాయ సబ్జెక్టులతో పాటు మోడ్రన్ లాంగ్వేజెస్ బోధించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అందుబాటులో ఉన్న దాదాపు రెండు లక్షల పైచిలుకు రాతప్రతుల స్కానింగ్ పనులను ఎస్వీ మాన్యుస్క్రిప్ట్ ప్రాజెక్ట్ ద్వారా వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమీక్షలో టిటిడి జెఈవో శ్రీమతి సదా భార్గవి, ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డా.రాధేశ్యామ్, ఇఇ మల్లికార్జున ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

13వ తేదీఎమ్మెల్సీ ఎన్నికల్లో మీగడ వెంకటేశ్వర రెడ్డిని గెలిపించండి

-బాబు రెడ్డి పోకిరెడ్డిని గెలిపించండి

బంగారు పాల్యం, మార్చి 10, మనం న్యూస్: ఈనెల 13వ తేదీ జరుగు ఎమ్మెల్సీ అభ్యర్థులు వెంకటేశ్వర రెడ్డి. బాబు రెడ్డిని. గెలిపించాలని యుటిఎఫ్ . ఎస్ టి యు. డి టి ఎఫ్ . ఆర్ యు టి ఏ. జెవివి. టి టి ఎస్ డబ్ల్యూ యు. జూనియర్ డిగ్రీ కాలేజీల అది పకులు. గురుకుల లు. ప్రైవేట్ టీచర్ సంగం. కాంటాక్ట్ ఉపాధ్యాయుల సంఘం ప్రజాసంఘాల బలపరిచి పిడిఎఫ్ అభ్యర్థి బాబు రెడ్డిని. మొదటి ప్రధానత ఇచ్చి మీ పవిత్రమైన ఓటును బాబు రెడ్డి ఓటు నెంబర్ కు వేసి గెలిపించాలని అలాగే ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాలో గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఈటీఎఫ్. ఎస్ టి యు. ఆర్ యు టి ఏ. జె వి వి. టిటిడిఎస్డబ్ల్యూఎఫ్ జూనియర్ డిగ్రీ కాలేజ్ ప్రైవేట్ టీచర్ సంఘాల కాంట్రాక్టర్ సంఘం కార్మికుల పెన్షన్ ప్రజా సంఘాల బలపరిచి పిడిఎఫ్ అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డిని ఒకటో నెంబర్ పై ఓటు వేసి గెలిపించాలని బంగారుపాలి మండలంలోని జోరుగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్ చదువుకున్న విద్యార్థులు తప్పనిసరిగా వీరికి ఓటు వేసి గెలిపిస్తే మన సమస్యలన్నీ అవకాశం ఉంటుందని బంగారుపాలెం మండలంలోని అక్కడక్కడ వెళ్లి ఉపాధ్యాయులు కాలేజీలకు వెళ్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం సుమిత్ర. గోవిందు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కేసులలో పట్టుబడ్డ మోటారు సైకిళ్ళ వేలం

శాంతిపురం, మార్చి 10, మనం న్యూస్: రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ నందు ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 07 మోటారు సైకిళ్ళను మరియు ఒక కారు ను చిత్తూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రిశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు 11.03.2023వ తేది అనగా శుక్రవారం రోజు రాళ్ళబూదుగూరు స్టేషన్ నందు వేలము వేయబడును. ఆసక్తి కలవారు బహిరంగ వేలముపాట నందు పాల్గొని 07 మోటారు సైకిళ్ళను మరియు ఒక కారు ను పొందవచ్చును అని తెలిపారు. 11.023.2023 వ తేదీ మధ్యాహ్నం 02.00 గంటలకు బహిరంగ వేలములో పాల్గొని మోటారు సైకిల్లను దక్కించు కోవలసిందిగా వేలములో పాల్గొను వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ తీసుకొని, 11.03.2023 తేదీ రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ లో రూ. 5000/- డిపాజిట్ కట్టి పేర్లు నమోదు చేసుకోవాలి అని ఎస్ఐ డి మునిస్వామి పత్రిక ముఖంగా తెలియజేశారు.

వై. సి. పి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకోసం నేతలు ముమ్మర ప్రచారం....

రామకుప్పం, మార్చి 10,మనం న్యూస్ : రామకుప్పం మండలం బంధార్లపల్లి పంధ్యాలమడుగు గ్రామపంచాయితీల్లో శుక్రవారం వై. సి. పి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డి గెలుపుకోసం మండల వై. సి. పి నేతలు ముమ్మరంగా ప్రచారం సాగించారు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక అభివృద్ధి పథకాలను ఓటర్లకు వివరిస్తూ వై. సి. పి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమలో మండల వై. సి. పి అధ్యక్షుడు బాబూరెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం జడ్. పి. టి. సి నితిన్ రాఘవరెడ్డి కొకన్వీనర్ చంద్రారెడ్డి మాజీ ఎం. పి. పి ఏ. జయప్ప రాజగోపాల్ రాంబాబు కేశవ రవీంద్రరెడ్డి యస్వంత్ జయచంద్ర మురళి మొహదూరు శ్రీవర్ధన్ హర్షవర్ధన్ లక్ష్మీనారాయణరెడ్డి శ్రీనివాసులు వై. సి. పి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ గెలిపించండి

బంగారుపాలెం, మార్చి 10, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని తెలుగుదేశం ఉన్ పార్టీ అభ్యర్థి శ్రీకాంత్ ను గెలిపించాలని శుక్రవారం.బంగారుపాళ్యం మండలంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్.పి జయ ప్రకాష్. తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ గౌడ్. బీసీ సెల్ నాయకుడు తెలుగుదేశం పార్టీ జిల్లా బుస నాగరాజా. కమల్ నాథ్ రెడ్డి మాజీ సర్పంచ్. మాజీ ఏఎంసి జయచంద్ర నాయుడు. ధరణి. వంశీ. తగ్గ వారి పల్లివైస్ సర్పంచి టిడిపి యువ నాయకుడు లోకనాథ్ నాయుడు. పార్లమెంటు సభ్యులు 170 గొల్లపల్లి సర్పంచి కోకో ప్రకాష్ నాయుడు. పార్లమెంటు బీసీ సెల్ సభ్యులు మాజీ ఎంపీటీసీ కోదండ యాదవ. మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. తెలుగు యువత రమేష. గిరిబాబు. మొగిలి టిడిపి నాయకుడు మంజునాథు. మాజీ ఎంపీటీసీ గిరిబాబు. నలగాంపల్లి సర్పంచి చిన్నయ్య. పూతలపట్టు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి. దేవాని. పలువురు టిడిపి నాయకులు బంగారుపాలెం మండలం లోని శాంతి నగరం. నలగాంపల్లి. ముంగరమ డుగు. వెంకటాపురం. తగ్గువారిపల్లి. మొగిలి. మొగలి వారి పల్లి. ఇందిరమ్మ కాలనీ. 17 శీ. గొల్లపల్లి. ఏర్లాళపల్లి. గ్రామాల్లో తిరిగి ఈనెల 13వ తేదీ జరుగు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని శ్రీకాంతను గెలిపించాలని ప్రచార కార్యక్రమంఉంచారు.అందులోభాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి గెలిపించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు. లోకేష్ కు కానుక ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరువులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆల్బండోజోల్ మాత్రలు పంపిణి....

రామకుప్పం, మార్చి 10, మనం న్యూస్ : రామకుప్పం మండలం విజలాపురం రామకుప్పం వీర్నమల పి. హెచ్. సి పరిధిలోని అన్ని పాఠశాలు ఉపాధ్యాయులకు అంగన్ వాడి కేంద్రాలకు శుక్రవారం ఎం. పి. డి. ఓ రాదాకృష్ణ ఆద్యర్యంలో ఆల్బండోజోల్ మందు బిళ్ళలు స్థాకును పంపిణి చేసినట్లు డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ తెలియజేశారు ఈ సందర్భంగా డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడతూ మార్చి 14 తేదీ జాతీయ డీవార్మింగ్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఆదేశానూసారం అన్ని పాఠశాలలు విద్యార్థులకు ఆల్బండోజోల్ మందుబిళ్ళలు వేయాలని ఆశయంతో ముందుస్తుగా ఉపాధ్యాయులకు పంపిణి చేయడం జరిగిందన్నారు ఈ చిన్న పిల్లలకు విద్యార్థులకు మందు బిళ్ళలు వేయడం వల్లారక్తహీనత కడుపునొప్పి వాంతులు నివారించవచ్చన్నారు డాక్టర్ లోకేష్ మాట్లాడతూ విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుకోవాలని పిల్లలకు పోషకాహారం గురించి వివరించారు ఈకార్యక్రమంలోడాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ డాక్టర్ లోకేష్ డాక్టర్ శశిధర్ మరియు ఉపాధ్యాయ్యలు అంగన్ వాడి వర్కర్లు ఏ. ఎన్. ఎం. లు ఆషాలు పాల్గొన్నారు.

వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీ శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించండి

బంగారుపాలెం, మార్చి 10, మనం న్యూస్: తవణంపల్లి మండలంలోని శుక్రవారం ప్రకాశం. నెల్లూరు. చిత్తూరు లో వైయస్సార్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని తనంపల్లి మండలం లోనే పలు గ్రామాల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డి గెలుపు కొరకు పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలము, వెంగంపల్లి, చెర్లోపల్లి గ్రామాల నందు మొదటిరోజు ప్రచారం లో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున వారి సన్నిహితులు మరియు నాయకులు తవణంపల్లి మండల నాయకులు ఎంపీపీ గీత హరికృష్ణ రెడ్డి, కన్వీనర్ సిద్ధంపల్లి హరి రెడ్డి, జడ్పిటిసి భారతి మధు కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, వైవి రమణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధు,యూత్ లీడర్ సాయి రెడ్డి, డిస్టిక్ కో కన్వీనర్ దినేష్ రెడ్డి మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు

- తిరుపతిలో అన్ని పోలింగ్ కేంద్రాలో పటిష్ట భద్రత ఏర్పాటు
- ఫిర్యాదులు అందిన వారి పేర్లను ఎ.ఎస్.డి. లిస్టు పి.ఓ. వద్ద అందుబాటులో వుంచి పరిశీలన
- ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు, సహకరించాలి
- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, మార్చి 10, మనం న్యూస్ : గత రెండు మూడు రోజులుగా ఒకే ఇంటి నెంబర్‌తో ఎక్కువ ఓట్లు వున్నాయని, బోగస్ సర్టిఫికెట్లు పెట్టారని సి.ఇ.ఓ. నుండి రాజకీయ పార్టీల నుండి ఫిర్యాదులు అందాయి, పరిశీలిస్తే కంప్యూటర్ ఎంట్రీ సమయంలో జరిగిన పొరపాట్లు, దరఖాస్తులలో వున్న అడ్రస్‌లను పరిశీలిస్తే ఆ ఓటర్లు వున్నారని తేలిందని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మద్యాహ్నం ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ కలెక్టరేట్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డేటా ఎంట్రీలో తప్పుల రావడానికి కారణమైన వారిపై చర్యలు తప్పవు, 138 పోలింగ్ కేంద్రాలు వుంటే 6 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగింది. ఒకే ఇంటి నెంబర్ పై వున్న ఓట్లను పరిశీలిస్తే 110 తేలాయి, దరఖాస్తుల మేరకు ఆ ఓటర్లు వేరే అడ్రస్‌లో వున్నారని తెలిసిందని అన్నారు. గెజిటెడ్ అధికారుల అటేస్టెడ్ సర్టిఫికెట్లు వున్నావాటిని ఓటర్ జాబితాలో ఉంచామని అన్నారు. ఎదో బారిగా జరిగిందని అంటున్న నేపద్యంలో తిరుపతిలో 14 పోలింగ్ కేంద్రాలు 14 సమస్యాత్మకంగా గుర్తించి వెబ్ క్యాస్టింగ్ , వీడియో గ్రఫీ , ఎ.ఎస్.డి. లిస్టు అందుబాటులో వుంచి, ఓటర్ స్లిప్‌తో పాటు, ఐడి ఖచ్చిత మైనదా ? కాదా అని నిర్ధారించి పి.ఓ.ఓటింగ్ కు అనుమతి ఇస్తారని అన్నా రు. దొంగ ఓట్లు వేయడానికి తావులేకుండా చర్యలు చేపట్టాం, దొంగ ఓటు వేయడానికి వచ్చాడని గుర్తిస్తే వెంటనే కేసు నమోదు, చర్యలు తీవ్రతరంగా ఉంటాయని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించాలి, అందురూ సహకరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ప్రతి పోలింగ్ కేంద్రానికి మైక్రో అబ్జర్వర్‌ల నియమించడం జరిగింది, పోలింగ్ కేంద్రంలో జరిగే విషయాలను రికార్డు చేసి జిల్లా ఎన్నికల అధికారికి సంబంధంలేకుండా నేరుగా ఎన్నికల కమిషన్ నియమించిన పరిశీలకులకు అందిస్తారని అన్నారు. ఎవరికీ బయాం దోలన వద్దు ఈ నెల 13 న ప్రశాంతంగా ఎం.ఎల్.సి. పోలింగ్ నిర్వహణకు చర్యలు చేపట్టామని వివరించారు. జిల్లాలోని నాలుగు డివిజన్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ అందుబాటులో ఉంచామని, ఈ నెల 12 న పి.ఓ., ఎ.పి.ఓ.లకు అందించనున్నామని వివరించారు.

తిరుపతి జిల్లా పట్టభద్రుల వివరాలు :

గూడూరు డివిజన్ డిస్ట్రిబ్యూషణ్ , రిసిప్షన్ కేంద్రం : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాటశాల పోలింగ్ కేంద్రాలు 11, ఓటర్లు 18,761 సూళ్ళూరు పేట డివిజన్, డిస్ట్రిబ్యూషణ్ , రిసిప్షన్ కేంద్రం : ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాలు 11, ఓటర్లు 15,238శ్రీకాళహస్తి డివిజన్, డిస్ట్రిబ్యూషణ్ , రిసిప్షన్ కేంద్రం : స్కిట్ కళాశాల పోలింగ్ కేంద్రాలు 11, ఓటర్లు 15,043 తిరుపతి డివిజన్, శ్రీపద్మావతి మహిళల డిగ్రీ మరియు పి.జి. కళాశాల పోలింగ్ కేంద్రాలు 29, ఓటర్లు 37,899 , మొత్తం పట్టభద్రుల ఓటర్లు: 86,941 తిరుపతి జిల్లా ఉపాధ్యాయ వివరాలు :గూడూరు డివిజన్, పోలింగ్ కేంద్రాలు 8, ఓటర్లు 1345సూళ్ళురుపేట డివిజన్, పోలింగ్ కేంద్రాలు 9, ఓటర్లు 893శ్రీకాళహస్తి డివిజన్, పోలింగ్ కేంద్రాలు 8, ఓటర్లు 811 తిరుపతి డివిజన్, పోలింగ్ కేంద్రాలు 12, ఓటర్లు 3083, మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు: 6132

నాటు సారా కాస్తు పట్టుబడ్డ వ్యక్తి

బంగారుపాలెం, మార్చి 10, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని కోరి వారి పల్లి చెందిన వరదరాజులు 67. తండ్రి చిన్న మొగులప్ప. అనే వ్యక్తి కోరి వారి పల్లి అటవీ ప్రాంతంలో నాటు సారా కాస్తూ పట్టుబడ్డాడు. పోలీసులకు అందిన సమాచారం ప్రకారం వరదరాజులు అడవి ప్రాంతంలో తనిఖీలు చేయగా దాదాపు 5 లీటర్లు సారా దొరికినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి. వారి సిబ్బంది వరదలు పైన కేసు నమోదు చేసి నట్లు పోలీసులు తెలిపారు

ద్విచక్రవాహనాలు నేడు వేలం

రామకుప్పం, మార్చి 10, మనం న్యూస్ : రామకుప్పం మండల పరిధిలో ఎక్సైజ్ కేసులో పట్టుబడిన 6 ద్విచక్ర వాహనాలను నేడు రామకుప్పం పోలీస్టేషన్‌లో వేలం వేస్తున్నట్లు ఎస్.ఐబి. కృష్ణయ్య తెలిపారు చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి ఆదేశాలప్రకారం 1)బజాజ్ ప్లాటినా 2)టి.వి.ఎస్ స్టార్ సిటీ 3)బజాజ్ డిస్కరీ 4) యమహా ఆర్.ఐ 5 5)హోండా డ్రీం యుగా 6)హోండా సి. బి యేగా యానికార్న్ వాహనాల ను నేడు ఉదయం 10 గంటలకు వేలం వేయబడుతుంది ఆసక్తిగలవారు ముందుగా 5 వేలు డిపోసిట్ కట్టివేలంలో పాల్గొని దక్కించుకోవాలని తెలిపారు

17న కురబలకోటలో సంత గేటు వేలం పాటలు

కురబలకోట, మార్చి 10, మనం న్యూస్: మండల కేంద్రం కురబల కోట వారపు సంత, దినసరి మార్కెట్ గేటు వసూలుతో పాటు షాపింగ్ రూము బాడుగకు బహిరంగ వేలం పాటలు ఈనెల 17న మద్యాహ్నం పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించడం జరుగుతుందని ఆ గ్రామ సర్పంచ్ సుక్కా సుజాత మనోహర్ తెలిపారు. ఈ వేలం పాటల్లో పాల్గొనదలచిన వారు ముందుగా నిర్ణీత డిపాజిట్టు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేంద్రను గెలిపించండి

బంగారుపాళ్యం, మార్చి 10, మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని జనసేన పార్టీ నాయకులు,కాపు నాయకులు శుక్రవారం సమావేశమై తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన మద్దతుతో పోటీ చేయుచున్న న్యాయవాది బుస్సా రాజేంద్ర కు సంఖ్య 17లో మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కాపు నాయకుడు ఆవుల శాంతమూర్తి, జనసేన నాయకులు సుబ్రహ్మణ్యం,నెహ్రూ రాయల్,కిషోర్ రాయల్,తులసి,కిరణ్,పురుషోత్తం,శివకుమార్,మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని న్యాయవాది అయిన రాజేంద్రను పెద్దల సభకు పంపిస్తే ప్రజాసమస్యలపై పోరాడతారని తెలిపారు.

శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించండి

తొట్టంబేడు, మార్చి 10, మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తొట్టంబేడు మండలం ఇంచార్జ్ పవిత్రమ్మ సూచనలతో తొట్టంబేడు మండలంలో పూడి గ్రామంలో నాలుగో విడత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్యాలెట్ నమూనాతో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి గారికి మొదటి (1) ప్రధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్ల ను కలిసి ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూడి సచివాలయ కన్వీనర్ నరసింహారావు,వైస్ సర్పంచ్ గజేంద్ర రెడ్డి, ఎంపీటీసీ గురుస్వామినాయుడు, ఎమ్మెల్సీ మండల ఇంచార్జ్ కేతినేని. వెంగళరావు, అశోక్ అద్దూరి,దారా నాగరాజు, మురళి యాదవ్, రామ చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య,బాలాజీ యాదవ్, నరసిం హా రెడ్డి, వాసు, శారద, సరళ, పుష్ప పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి తీసుకెళ్తున్న వ్యక్తి అరెస్టు

కుప్పం, మార్చి 10, మనం న్యూస్ : శుక్రవారం ఉదయం గుడుపల్లి మండలం, కుప్పం-పలమనేరు రోడ్, చప్పిడిగరుగులు క్రాస్ వద్ద కుప్పం రూరల్ ఇన్‌స్పెక్టర్ వీ.ఎ.రియాజ్ అహ్మద్, గుడుపల్లి సబ్-ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు మరియు సిబ్బంది శాంతిపురం మండలం, కడపల్లి పంచాయితీ, మాదనపల్లి గ్రామస్తుడు ముని వెంకటప్ప, వయస్సు 55 సం.లు, తండ్రి పేరు లేట్ మునస్వామి అనునతని వద్ద నుండి ప్లాస్టిక్ సాంచిలోని 10 కేజీల గంజాయిని స్వాదీనము చేసుకోవడ మైనది. సదరు గంజాయి విశాఖపట్నంకు చెందిన వ్యక్తి కుప్పంకు తీసు కొచ్చి, ముని వెంకటప్పకు ఇస్తాడని, సదరు గంజాయిని మునివెంకటప్ప చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి కుప్పం మరియు బెంగళూరు పరిసర ప్రాంతాలలో అమ్ముతాడని విచారణలో తెలిసింది. దీనిపై గుడుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ముద్దాయి ముని వెంకటప్పను రిమాండు నిమిత్తం కుప్పంకోర్టుకు తరలించడ మైనది.

విద్యార్థులు తమ హక్కుల కోసం ఉద్యమించాలి : సాకే నరేష్

- బిసి విద్యార్థి ఫెడరేషన్ (బిసివిఎఫ్) నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం, మార్చి 10, మనం న్యూస్ : బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సాకేనరేష్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వం తీసుకుంటున్న బిసి వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు బీసీఆర్ పిఎస్ సంస్థాగత బలోపేతానికి కమిటీలు, సభ్యత్వం చేయాలని పలు తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం బిసిఆర్ పిఎస్ అనుబంధ విద్యార్థి సంస్థ బిసివిఎఫ్ అనంతపురం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.జిల్లా అధ్యక్షుడుగా భార్గవ్, విద్యార్థినీల కన్వీనర్ గా మనోహరి,కో కన్వీనర్ లుగా కల్పన, శశివర్ణ, ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్, కార్యదర్శిగా జయప్రకాష్, ట్రెజరర్‌గా మనోజ్, ఉపాధ్యక్షులుగా కార్తిక్, మురళి, కార్యవర్గ సభ్యులుగా 26 మందిని నియమించి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. తరువాత జాతీయ అధ్యక్షులు సాకేనరేష్ మాట్లాడుతూ నూతన కమిటీకి పలు సూచనలు చేసి అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు బాధ్యతలు ఇచ్చిన సాకేనరేష్ అన్నకి ధన్యవాదములు తెలియజేస్తూ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.

టిటిడి కళాశాలల్లో చదవడం పూర్వజన్మ సుకృతం

- జేఈవో సదా భార్గవి
- శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల 47వ వార్షికోత్సవం

తిరుపతి, మార్చి 10, మనం న్యూస్ : శ్రీ వేంకటేశ్వర స్వామివారి పాదాల చెంతగల టీటీడీ కళాశాలల్లో చదవడం విద్యార్థినుల పూర్వజన్మ సుకృతమని జేఈవో శ్రీమతి సదా భార్గవి పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల 47వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఈవో మాట్లాడుతూ, ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, పట్టుదలతో శ్రమిస్తే అనుకున్న స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. విద్యార్థినులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, క్రమశిక్షణతో నడచుకుని చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కళాశాలలో నిర్వహిస్తున్న డిఇసిఇ, డి.ఫార్మసీ గ్రూపులకు నేషనల్ బోర్డు అఫ్ అక్రిడిటేషన్ (చీ.డీ..) గుర్తింపు లభించడం హర్షణీయమన్నారు. ఇందుకోసం సహాయ సహకారాలు అందించిన అన్ని విభాగాల అధికారులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ విద్యాశాఖ అధికారి డా. ఎం. భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా. జి.అసుంత, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఎం.మునిరత్నం నాయుడు అధ్యాపకులు పాల్గొన్నారు.

సమాన హక్కుల కోసం ఉద్యమిద్దాం

- ఐద్వా జిల్లా కార్యదర్శి గౌతమి

సోమందపల్లి, మనం న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఐద్వా మరియు సిఐటియు కమిటీల ఆధ్వర్యంలో కామ్రేడ్ గాయత్రి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గౌతమి మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం, హింస, దోపిడీ, వివక్షతకు వ్యతిరేకంగా సమాన న్యాయం కావాలనే డిమాండ్తో అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిగా మహిళలు పోరాటం కొనసాగించాలని కోరారు. నాడు న్యూయార్క్ నగరంలో టెక్స్టైల్ కార్మికుల చేసిన పోరాట ప్రతిరోజు ఆకలితో బ్రతకడం కన్నా పోరాడుతూ చావటం మేలు అనే నినాదంతో కుట్టు పనిచేసే మహిళా కార్మికులు వేలాది మంది సమ్మె చేసి 125 మంది యువ మహిళలు ప్రభుత్వం జరిపిన కాల్పులలో మరణించారు. అయినా ఆ పోరాటం పని గంటలు తగ్గించాలని, వేతనాలు పెంచాలని, ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కోసం పెద్ద ఎత్తున కొనసాగింది. నేటి ప్రభుత్వాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు జరుపుతున్న మహిళల పరిస్థితి ఏమాత్రం మెరుగు కాకపోగా మరింత దిగజారుతున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. బిజెపి ప్రభుత్వం సతీసహగమనం ఆచారం చాలా గొప్పది అని పార్లమెంట్ సాక్షిగా మాట్లాడడం అంటే బిజెపి ఎంపీలు మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉంది భారతదేశం ఏం తినాలి, ఏం కట్టుకోవాలి, ఎంతమంది పిల్లలను కనాలి అనే శాసించే స్థాయికి మతోన్మాదం పెరిగిందని విమర్శిం చారు. మహిళలను గౌరవించాలని పైకి మాట్లాడుతూ బిల్కీ శోభాను మీద అత్యాచారం జరిపిన 11 మంది దోషులను విడుదలకు ఆదేశించడం అంటే మోడీకి మహిళా సాధికారత గురించి మాట్లాడే హక్కు ఉందా అని ప్రశ్నిం చారు. మహిళలు పోరాడి సాధించిన చట్టాల అమలుపట్ల ప్రభుత్వాలకి చిత్తశుద్ధి లేదు. 10మంది పనిచేస్తున్న ఏ సంస్థలోనైనా ప్రసూతి సెలవుల కోసం భారత్ మెటర్నటీ బెనిఫిట్‌లను తీసుకొచ్చి దీని ద్వారా 182 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను ఇవ్వాలని నిబంధన , లైంగిక వేధింపుల నివారణకు కంప్లైంట్ కమిటీలు వేయాలని ఉన్న నిబంధన చాలాచోట్ల అమలు చేయడం లేదు, గృహహింస పెరిగిన చట్టం అమలు చేయడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాల వలన మహిళల్లో పేదరికం, నిరుద్యోగం పెరిగి ఆకలి చావులు వస్తున్నాయి. సినిమాలు, వ్యాపార ప్రకటనలు స్త్రీల అందాలను వ్యాపారం చేసుకుంటు లాభార్జన తప్ప విలువలేని పెట్టుబడుదారి వ్యవస్థ స్త్రీల శరీరాన్ని సరుకుగా మార్చింది. మరోవైపు స్త్రీల అభిప్రాయాలకు, ఆలోచన లకు ఏమాత్రం విలువ లేకుండా ఉంచేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయి. వీటన్నింటినీ వ్యతిరేకిస్తూ ఇప్పటికే మహిళలు పోరాడుతు, ప్రతి ఘటిస్తున్నారు. అయితే మరింత సంఘటితంగా పోరాటాలు చేయాలి. ఎక్కువ భాగం వారి ప్రేమ వివాహాలను, కులాంతర వివాహాలను ఆమో దించడం లేదు. వారు ధరించే వస్త్రాలపై నడవడికపై అడుగడుగున ఆంక్షలు అమలు చేస్తున్నారు. వివక్ష , అంటరానితనం, సమానత్వం, హక్కుల సాధన లాంటి సమస్యల పరిష్కారం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు విస్తృతంగా జరపి పరిష్కార వేదికలుగా ఈ అంతర్జాతీయ మహిళా ఉత్సవాలు ఏ ఉండాలని కొనియాడారు . రాబోయే రోజుల్లో మహిళలు ఐక్యంగా కలిసికట్టుగా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంగ న్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి శ్రీదేవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు త్రివేణి, మండల నాయకులు శోభారాణి, గాయత్రి , మహిళలు ముంతాజ్, అలివేలమ్మ, షబానా, చంద్రకళ , భారతి , శాంతి, గంగాదేవి, అలివేలమ్మ, గంగోత్రి మరియు 100 మంది మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు ఘనంగా సన్మానం

రొద్దం, మార్చి 10, మనం న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సత్య సాయి జిల్లా రొద్దం మండలం పెద్దమంతూరు గ్రామం పంచాయతీ సచివాలయ ఆవరణం నందు ప్రశాంతి మహిళ రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు కార్యదర్శి యు. రామాంజనమ్మ ఎం ఎన్.మంజుల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంత ర్జాతీయ మహిళా దినోత్సవం నకు రామాంజనమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దమంతూరు గ్రామ సర్పంచి అశ్వత్తమ్మ చెరుకూరు గ్రామ సర్పంచి సుభాషిణి, పెద్దమంతురు ఎంపీటీసీ గంగమ్మ , స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం. ఆశవర్కర్లు. సచివాలయ మహిళా సిబ్బంది. సీనియర్ ఆశా వర్కర్ గిరిజమ్మ, స్థానిక అంగన్వాడి సెంటర్ ఉపాధ్యాయురాలు నిర్వాహకులు ఎం. సాయి లీల మరియు గ్రామ పొదుపు సంఘం సభ్యులు లీడర్లు పాల్గొన్నారు. అదే విధంగా పెనుకొండ విశిష్ట అతిథిగా పెనుగొండ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఎస్. రవుఫ్ సహకార శక్తి పక్షపత్రిక ఎడిటర్ ,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మూర్తి పాల్గొని మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసినారు. పాత్రికేయులు రవుఫ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ముఖ్యంగా మనం నిత్యము చూస్తున్న వివాహాది శుభకార్యాలలో అచ్చు వేసే ఆహ్వాన పత్రికలో ముందుగా శ్రీమతి శ్రీ అనే ఉంటుంది. స్త్రీకి ఉన్నత స్థానం కల్పించబడినది. భారతదేశంలో పురాణ పురుషులు కూడా ప్రతి విజయా నికి ముందుగా స్త్రీ నే ఆహ్వానిస్తూ విజయ సూచకగా చూస్తారు. ఇప్పటికీ కొంతమంది గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది కి సర్పంచ్లకు విద్య లేదు కానీ ఈరోజు అన్ని రంగాల్లో ముందున్నారు. కాబట్టి ప్రతి ఇంటిలోన విద్య ను అభ్యసించాలని రాత్రి పూట వయోజన విద్య కార్యక్రమం తిరిగి మొద లు పెట్టాలని స్త్రీ మూర్తిని గౌరవించుకోవాలని తెలియజేసినారు. అదే విధంగా డివిఎంసి సభ్యులు మాట్లాడుతూ ప్రతి మహిళ ఈరోజు పురుషు లతో పాటు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నది. శక్తివంతమైన ఆయుధం కన్నా మహిళా శక్తి శక్తివంతమైందని నిరూపిస్తున్నారు అన్నారు. ఈరోజు తమిళనాడు రాష్ట్రంలో ఒక అందు మహిళ ఐఏఎస్ సాధించింది. కేరళ రాష్ట్రంలో ప్రసూతి సెలవులతో పాటు పీరియడ్స్ సెలవులు మంజూరు చేయాలని ఒక యూనివర్సిటీ విద్యార్థి నాయకురాలు ప్రభుత్వాన్ని కోరింది. స్పందించిన ప్రభుత్వం వెంటనే జీవో చేసింది. కాబట్టి ప్రతి మహిళను ఈ సమాజం గౌరవిస్తుంది అందరూ కూడా విద్యలో ముందున్నారని తమ పిల్లలను వారి భవిష్యత్తు కొరకు విద్య నేర్పించాలని ఒక మంచి గుడ్డలు వేయకున్నా పర్వాలే ఒక మంచి పుస్తకం కొనిచ్చి వారిని విద్య పట్ల ప్రోత్సహించాలని కోరుతూ మరొక్కసారి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. మహిళలందరికీ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

15 నుండి ఇంటర్‌మీడియట్ పరీక్షలు

- పరీక్షలకు హాజరు కానున్న జిల్లాలో 73 పరీక్షా కేంద్రాలు 58750 మంది అభ్యర్థులు : డి ఆర్ ఓ

తిరుపతి, మార్చి 10, మనం న్యూస్: ఈ నెల 15 నుండి ఏప్రిల్ 04 వరకు ఇంటర్ మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలు నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సాయత్రం స్థానిక కలెక్టరేట్ లో ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి సమీక్ష నిర్వహించగా కన్వినియర్ మరియు ఆర్ఐ ఓ వి.రమేష్ , జిల్లా అధికారులు హాజరయ్యారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఇంటర్ మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల నిర్వహణ సమయం ఉదయం 9.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంటల వరకు ఉంటుందని, పరిక్షా కేంద్రాల వద్ద పోలిస్ బందోబస్తు ఏర్పాటు, ఉదయం 6.00 గంటల నుండి పరీక్షా కేంద్రాలకు బస్సు సౌకర్యం, పరీక్షా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖలు చూడాలని అన్నారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాలు 58750 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని , డి.ఇ.ఓ. సహకరించాలని సూచించారు. ఎండల దృష్ట్యా త్రాగునీరు , మెడికల్ డిపార్ట్ మెంట్ మెడికల్ క్యాంపుల ఏర్పాటు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో వుంచాల్సివుంటుందని సూచించారు. ఎస్ హెచ్ ఓ లు పోలిస్ స్టేషన్ నందు ప్రశ్నాపత్రాలు బద్రత చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. ఈ సమీక్షలో ఆర్ఐ ఓ రమేష్, ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి స్వర్ణ లత, డి.ఇ.ఓ. శేఖర్ , వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలిస్, ఆర్ టి సి శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో అడవి జింక మృతి

రామసముద్రం, మార్చి 10, మనం న్యూస్:మండలంలోని కాప్పల్లి పంచాయతీ, బైరాజుపల్లి గ్రామ సమీపాన శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో మేత కోసం పంట పొలాల్లోకి వచ్చిన జింక పిల్లను అదే గ్రామానికి చెందిన సుమారు 10 కుక్కలు జింకను వెంబడించి గ్రామానికి తరుముకొని వచ్చి జింకపై దాడి చేస్తుండగా గమనించిన గ్రామస్తులు కుక్కలను కట్టడి చేసినారు. ఈ దాడిలో జింక పిల్లకు తీవ్రంగా గాయాలు కావడంతో మరియు లేవలేని స్థితిలో ఉన్న జింక పిల్లలను కుక్కల బారి నుండి గ్రామస్థులు రక్షించి సంబంధిత ఫారెస్ట్ అధికా రులకు తెలుపగా వారు అక్కడికి చేరుకొని గాయపడిన జింక పిల్లను చికిత్స నిమిత్తం అనిమల్ హస్బండరీ అంబులెన్స్ ద్వారా మదనపల్లెకు తరలిస్తూ, చికిత్స నిర్వహిస్తుండగా కాప్పల్లె డంపింగ్ యార్డ్ వద్ద మృతి చెందడం జరిగింది. మరియు సంబంధిత వెటర్నటీ వైద్యులు ఈ జింక పిల్లలకు పంచనామ నిర్వహించి ఫారెస్ట్ అధికారుల సమక్షంలో దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కుక్కల నుండి మూగజీవలను కాపాడాలని అన్నారు. సంబంధిత అధికారులు తగ చర్యలు తీసుకోవాలని ఇన్ని సంఘటనలు జరుగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీదేవి ,అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ కిరణ్, వెటర్నటీ వైద్యులు దినేష్ మరియు మంజు, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థినులకు ధైర్యాన్ని ఇవ్వండి

- జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, మార్చి 10 (మనం ప్రతినిధి): విద్యార్థినులకు ధైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.పట్టణంలోని ధర్మన్న కాలనిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు గురువారం అస్వస్థతకు లోనవగా అనారోగ్యంగా ఉన్న కొంతమంది విద్యార్థినులను ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తుండగా... శుక్రవారం కలెక్టర్ ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించి విద్యార్థినులకు ధైర్యానిచ్చారు. ఆరోగ్య పరిస్థితులను ప్రతి ఒక్కరినీ స్వయంగా పరామర్శిస్తూ పేరుతెలుసు కుంటు సమస్యను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ అందుబాటులో ఉన్నారని విద్యార్థినులకు ధైర్యం చెప్పారు.అనంతరం పాత్రికేయుల తో కలెక్టర్ మాట్లాడుతూ... అపాయం లేదని వైద్యులు నిరంతర పర్య వేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల సమయం ఆసన్నమైందని ఈ సమయంలో విద్యార్థులకు ధైర్యాన్ని ఇవ్వాలని సూచించారు. విద్యా ర్థిను లు అస్వస్థకు గురికావడం పై విచారణ చేపట్టామని తగిన చర్య లు తీసుకుంటామని అన్నారు.అంతకుముందు కలెక్టర్ ధర్మన్న కాలని లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యా లయంను సందర్శించి అస్వస్థతకు గురి కావడంకు గలా కారణాలను హాస్టల్ అధికారులు సిబ్బందిని ఆడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. వంటగదిని పరిశీలిస్తూ తగు సూచనలు ఇచ్చారు.స్టాక్ రూమ్‌ను సందర్శించి స్టాక్‌ను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లా డుతూ ధైర్యంగా ఉండాలని, సమస్యలు ఉంటే డాక్టర్‌లకు చెప్పాల న్నారు. ఇంజనీరింగ్ అధికారులతో పైప్‌లైన్ పనులు చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా జనరల్ హాస్పిటల్స్ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వెంకట రాములు, విద్యాశాఖ అధికారి రామారావు, వైద్య శాఖ అధికారి హరీష్ రాజ్, డాక్టర్ జగదీష్, మునిసిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, డి.ఈ.ఉపేందర్, జెండర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ భవాని ఉప వైద్యాధికారి ఉమాగౌరి తదితరులు ఉన్నారు.

బాలింత మృతికి వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమా..?

- సరైన సమాచారం అందించకనే
- మృతి చెందిందని భర్త ఆరోపణ

కోనరావుపేట, మార్చి 10 (మనం న్యూస్): కోనరాపేట ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో బాలింతతో పాటు శిశువు మృతి చెందిన ఘటనలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామం అహ్మద్ హుస్సేన్ పల్లికి చెందిన సుమలత గురువారం ఆస్పత్రిలో మృతి చెందిన విషయం విదితమే. ఈ ఘటనలో వైద్య సిబ్బంది సరైన సమయంలో సలహాలు ందించకపోవడం, గర్భిణీకి, ఆమె బంధువులకు అవగాహన కల్పించకపోవడంతోనే మరణం సంభవించిందనే ఆరోపణ లు వ్యక్తమవుతున్నాయి. సదరు మహిళ గర్భవతి అయినప్పటి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రతి నెల పరీక్షలు నిర్వహించుకున్న సమయంలో మహిళ పరిస్థితిని తెలియపరచని వైద్య సిబ్బంది ఆమె మరణించిన అనంతరం రక్తహీనత అని పేర్కొంటు న్నారని మృతు రాలి భర్త ఉల్లెందుల మధుకర్ పేర్కొంటున్నారు. పరీక్షలు నిర్వహించిన సందర్భంలో అంతా సవ్యంగా ఉందని పేర్కొన్న వైద్యాధికారి, ఎఎన్ ఎంలు తమకు రక్తపరీక్షల నివేదికలు కూడా అందించలేదన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించాల్సిన వైద్యులు, సిబ్బంది పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరి ంచారని, గ్రామానికి చెందిన ఎఎన్ఎం కూడా తన భార్య గురించి ఏనాడూ పట్టించు కోలేదని ఆయన ఆరోపించారు. కడుపులోనే శిశువు మరణించారని పేర్కొంటూ ఆపరేషన్ చేసిన వైద్యులు, మృత శిశువును బయటకు తీసి, తన భార్య ప్రాణాన్ని కూడా బలిగొన్నారని రోధించా డు. మండల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే తన భార్య మృతి చెందిం దని, తాను తన ఇద్దరు పిల్లలు దిక్కులేని వారమయ్యామని వాపో యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గర్భిణీలు, బాలిం తల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకో వాలని బాధితుడు కోరాడు. ఇదే విషయమై కోనరావుపేట మండల వైద్యాధికారి వేణుమాధవ్ ను వివరణ కోరగా తన దగ్గరికి చెకప్ కు వచ్చిన సమయంలో ఐదున్నర గ్రాములు రక్తం మాత్రమే ఉందని అది చూసి తాను మందులు రాసి, జిల్లా ప్రధాన ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించానన్నారు. తదుపరి ఏఎన్ఎం ఎలాంటి సలహాలు సూచనలు చేసిందో తనకు తెలియదని పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్‌కు మరో మణిహారం

- భూత్పూర్-చించోలి హైవే పనులు ప్రారంభం
- వీరన్నపేట, టీడీగుట్ట మీదుగా మరో బైపాస్
- చించోలి హైవేతో ముంబాయికి తగ్గనున్న 90 కి.మీ దూరం
- బెంగుళూరు హైవే నుండి మహబూబ్‌నగర్ మీదుగా పెరుగనున్న వాహనాల రద్దీ
- సీఎం కేసీఆర్ సహకారంతో చించోలీ హైవే సాకారం
- హైదరాబాద్ రింగ్ రోడ్డు స్థాయిలో మహబూబ్‌నగర్‌లోనూ ఏర్పాటు
- భూత్పూర్ చించోలి హైవే పనుల
- భూమి పూజ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, మార్చి 10, మనం బ్యూరో: టీడీగుట్ట, వీరన్నపేట మీదుగా నిర్మించనున్న మరో నూతన బైపాస్ మహబూబ్ నగర్ కు మణిహారంగా మారనుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. భూత్పూర్ నుంచి కోస్గి మీదుగా చించోలి వరకు నిర్మించే హైవే పనుల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వీరన్నపేట, టీడీగుట్ట మీదుగా నిర్మించే బైపాస్ వల్ల మహబూబ్‌నగర్ పట్టణానికి రోడ్డు కనెక్టివిటీ మరింత విస్తృతం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. చించోలి హైవేలో భాగంగా... భూత్పూర్ నుంచి మహబూబ్ నగర్ పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం సహా కోస్గి సమీపంలోని దుద్యాల గేట్ వరకు సుమారు 60 కి.మీ రోడ్డు నిర్మాణ పనులను రూ. 475.74 కోట్ల వ్యయంతో చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. చించోలి హైవే నిర్మాణం వల్ల ముంబై వెళ్లేందుకు సుమారు 90 కి.మీ దూరం తగ్గుతుందని తెలిపారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర వాహనాలు చించోలి హైవే మీదుగా వెళ్లడం వల్ల ఈ ప్రాంత అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుంద న్నారు. ఈ హైవే నిర్మించాలని ప్రజలు ఎవరూ కోరలేదని... జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తామే ప్రతిపాదించినట్లు ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి ఈ హైవే మంజూరీ చేయించా రన్నారు. ఈ రోడ్డు నిర్మించేందుకు ఈ ప్రాంతంతో బంధుత్వం ఉన్న కేంద్ర ఉపరితల రవాణా శాఖకు చెందిన ఓ అధికారి సహకారం కూడా ఉందని ఆయన అన్నారు. కనీసం ఆరుసార్లు వ్యక్తిగతంగా ఢిల్లీకి వెళ్లి రోడ్డు తీసుకు వచ్చామని వివరించారు.

– టీడీగుట్ట, వీరన్నపేటకు మహర్దశ...

ప్రస్తుతం ఉన్న బైపాస్ రోడ్డుకు అదనంగా మరో నూతన బైపాస్ నిర్మాణం వల్ల టీడీగుట్ట, వీరన్నపేట వంటి వెనుకబడిన కాలనీలకు మహర్దశ పట్టణ ఉందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ బైపాస్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ చిక్కులు లేకుండా వేగవంతంగా ప్రయాణించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. తద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు అవకాశం ఏర్పడి స్థానికంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత విస్తృతం అవుతాయన్నారు. గతంలో ఓ ప్రతిపక్ష నేత బంధువు భూత్పూర్– మహబూబ్ నగర్ రోడ్డు నిర్మాణ పనుల కాంట్రాక్టు తీసుకుని మూడు బ్రిడ్జిలను నిర్మించ కపోవడం వల్ల నిత్యం అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. అయినా ఆ అంశం పై ఎవ్వరూ మాట్లాడలేదన్నారు. వారు పనులు చేయకపోవడంతో తాము ప్రత్యామ్నాయ ంగా ఎంతో కృషి చేసి ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు స్థాయిలో జిల్లాల పరిధిలో మొట్టమొదటిసారిగా మన జిల్లా కేంద్రంలో బైపాస్ పనులు పూర్తి చేస్తామన్నారు. ఏడాది నరేలోపు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వివరిం చారు. గత 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూత్పూర్ – మహబూబ్ నగర్ బ్రిడ్జ్‌ల నిర్మాణాలను ఏడాది లోపే పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధిని ఓర్వలేక పనులు ఆపాలని కుట్రలు చేస్తే తాము కష్టపడి మరిన్ని పనులు తీసుకువస్తామని తెలిపారు. ఇన్నాళ్లుగా ఇలాంటి ఓ హైవే నిర్మించా లనే ఆలోచన గత పాలకులకు ఎందుకు రాలేదని మంత్రి ప్రశ్నించారు. మహబూబ్ నగర్– జడ్చర్ల రోడ్డు నిర్మాణాన్ని పట్టించుకోక ఏడాదికి కనీసం 12 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడే పరిస్థితి ఉండేదన్నారు. భారత్ మాల రోడ్డు పను లు జరగకుండా అడ్డుకున్నప్పటికీ ప్రస్తుతం మరో బైపాస్ తీసుకురావడానికి ఆయన ఉదహరించారు.

– కాలుష్య రహిత పరిశ్రమను అడ్డుకునే కుట్రలు...

కాలుష్యాన్ని అరికట్టే లిథియం గిగా పరిశ్రమను తీసుకువస్తే... అభివృద్ధి నిరోధకులు కాలుష్యం పేరిట కుట్రలు పన్నుతూ ఆ పరిశ్రమను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని తాము కష్టపడుతుంటే... రాజకీయ ప్రయోజనాల కోసం ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు చేయడం సరైన విధానం కాదన్నారు. మహబూబ్‌నగర్‌కు పరిశ్రమ లు తీసుకు రావడానికి అష్టకష్టాలు పడుతున్నామని ప్రతిపక్షాలు అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో జిల్లా కేంద్రంలో పది లక్షలకు పైగా జనాభా పెరుగుతుందని మహానగ రంగా మారుతుందని అదే స్థాయిలో అభివృద్ధి కూడా ఉంటుందని ఆయన అన్నారు.

– లిథియం పరిశ్రమపై ఎన్నారైలు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

ఇటీవల తాను జర్మనీ పర్యటనకు వెళ్ళిన ప్పుడు అక్కడ ఉద్యోగాలు చేస్తున్న మన ప్రాం తానికి చెందిన యువకులు దివిటిపల్లి వద్ద ఏర్పా టు చేస్తున్న లిథియం పరిశ్రమ గురించి తనతో చర్చించినట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అంత పెద్ద పరిశ్రమ మన ప్రాంతంలో రావడం పట్ల ఎన్నారైలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. కాలుష్యంపై కొందరు చేస్తున్న కుట్ర లపై వారితో చర్చ జరిగినట్లు ఆయన వివరిం చారు.మనఐటి కం ఎనర్జీ పార్కులో స్టార్టప్స్ ఏర్పాటుకు ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు.

– ఈనెలాఖరులోఐటీ టవర్ ప్రారంభం...

ఎంతో ప్రతిష్టాత్మకంగా దివిటిపల్లి ఐటి కం ఎనర్జి పార్క్ లో నిర్మించిన ఐటీ టవర్ ను ఈ నెలాఖరులోపు ప్రారంభించనున్నట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఒకప్పుడు వలసల జిల్లా అని అవహేళన చేసిన వారికి గుణపాఠం చెబుతూ పెద్ద ఎత్తున పరిశ్రమల నిర్మాణంతోపాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచుతామని ఆయన అన్నారు. ఒకప్పుడు చిన్న చిన్న రోగాలకు చికిత్సల కోసం హైదరాబాద్ కు వెళ్లాల్సి వచ్చేదని... ఇప్పుడు క్యాన్సర్ లాంటి వ్యాధులకు కూడా ఇక్కడ చికిత్సలను అందుబాటులోకి తెచ్చేలా 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. గతంలో పాలమూరు అభివృద్ధిని... ఇప్పటి అభివృద్ధిని ప్రజలే బేరీజు వేసుకోవాలని మంత్రి కోరారు. మహబూబ్ నగర్ పట్టణం నలుమూలల్లో పర్యాటక, విద్య, పరిశ్రమల స్థాపన చేస్తామన్నారు. అందరం కలిసి మహబూబ్ నగర్‌ను అభివృద్ధి చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కే.సి నరసింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రోడ్డు నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.సి.సి ఎండి రాము, జీఎం దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుత పులి చర్మం స్వాధీనం

- 9 మంది అరెస్ట్
- అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎ అప్పయ్య
- చత్తీస్గఢ్ కు చెందిన 3 ఏపీకు చెందిన 5 తెలంగాణకు చెందిన ఒకరు
- మొత్తం తొమ్మిది మంది అరెస్ట్
- మూఢనమ్మకాలు కారణంగా వన్య ప్రాణుల వధ

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 10 (మనం ప్రతినిధి) : అరుదైన వన్యప్రాణి విభాగానికి చెందిన చిరుతపులి ఛర్మాన్ని స్వాధీనం చేసుకుని 9 మంది నిందితులను అరెస్టు చేసినట్లు కొత్తగూడెం అసిస్టెంట్ కన్వర్టర్ ఆఫ్ ఫారెస్ట్ ఏ అప్పయ్య మీడియా సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ అటవీశాఖ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. చత్తీస్గడ్ రాష్ట్రం లోని చింతల్ నా అటవీ ప్రాంతంలో సుమారు 6 నెలల క్రితం చత్తీస్గఢ్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు మగ చిరుతపులిని వేటాడారని, అన ంతరం ఆ చెరుత పులి చర్మాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చింతూరు అటవీ ప్రాంతంలో ఉన్న మరో ఇద్దరు వ్యక్తుల వద్దకు తీసుకువచ్చి వారి వద్ద ఉంచారని తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం (ఒంగోలు) జిల్లాకు చెందిన మరో ముగ్గురు వ్యక్తులు అందరూ కలిసి అంతర్జాతీయ మార్కెట్లో చిరుత పులి చర్మాన్ని సొమ్ము చేసుకుం దామని ప్రయత్నాలు సాగించారని అప్పయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో, సారపాక ప్రాంతానికి చెందిన మరో వ్యక్తి కలిసి ఈ చర్మాన్ని అమ్మేం దుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్న తరుణంలో అంతిమంగా కొత్తగూడెం పట్టణంలోని ఇల్లెందు క్రాస్ రోడ్డు సమీపాన ఉన్న అటవీ ప్రాంతంలో 9 మందివ్యక్తులు సమాలోచనలు చేస్తుండగా, చిరుత పులి చర్మాన్ని స్వాధీనం చేసుకొని, 9 మంది వ్యక్తులను అటవీశాఖ సిబ్బంది అరెస్టు చేసినట్లు తెలిపారు. కాగా అటవీ శాఖ 'సెర్చ్ టీం' రెండు నెలల వీరిపై నిఘా ఉంచి వీరి కదలికలను నిత్యం గమనిస్తున్నట్లు ఏ సి ఎఫ్ అపాయ తెలిపారు.

మూఢ విశ్వాసాల కారణంగా వన్యప్రాణుల మనుగడకు ముప్పు :

ప్రజలలో నెలకొని ఉన్న మూఢవిశ్వాసాల కారణంగా వన్యప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఎసిఎఫ్ అప్పయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిరుత పులి చర్మంపై కూర్చొని క్షుద్ర పూజలు నిర్వహించినట్లయితే కరెన్సీ నోట్ల కట్టల వర్షం కురుస్తుందని మూఢవిశ్వాసాలను అడ్డుపె ట్టుకొని చిరుత పులి చర్మాన్ని అంతర్జాతీయ మార్కెట్లో అమ్మేందుకు ప్రయత్నం చేశారని ఎట్లాకే లకు పట్టుపడ్డారని ఏసిఎఫ్ అప్పయ్య తెలిపారు. మూడవిశ్వాసాల కారణంగా అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణి సంపద ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీంతోపాటు అడవులను సంరక్షించు కోవాల్సిన బాధ్యత కూడా ఉందని అడవులు ఉంటేనే వన్యప్రాణుల మనవడ సాధ్యమవుతుం దని వన్య ప్రాణులు ఉంటేనే వాతావరణ సమతుల్యత లేదా స్థిరంగా ఉంటుందని ఏసిఎఫ్ అక్కయ్య తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కొత్తగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సురేష్, రామవ రం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమ, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వేలం పాట ద్వారా ఆదాయం రూ. 31,81,200

- ముద్దికుప్పం రూప రామమూర్తి

చంద్రగిరి, మార్చి 10, మనం న్యూస్ : చంద్రగిరి గ్రామపంచాయతీ లో శుక్రవారం 10 గంటలకు 2023-24 సంవత్సరానికి చంద్రగిరి గ్రామ పంచాయతీకి సంబంధించి ఆదాయము ఇచ్చు వనరుల వారపు సంత, ప్రైవేట్ బస్టాండ్ , జంతు వధ శాల, టాయిలెట్స్, ఆర్.ఓ వాటర్ ప్లాంట్ , రుసుములు వసూలు చేసుకొను హక్కు కొరకు బహిరంగ వేలము గ్రామ సర్పంచ్ ముద్దికుప్పం రూప రామమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము5,41,800 రూపాయలు ఆదాయం ఎక్కువగా వచ్చినట్లు పంచాయతీ ఈవో మహేశ్వరయ్య సంయుక్తముగా తెలిపారు.వారపు సంత రూ23,24,000/-లుకు హెచ్చు పాటదారుడుగాకె. సునీల్, ప్రైవేట్ బస్టాండ్ రూ7,00,000/-లుకు హెచ్చు పాట దారుడుగాకె. యల్లయ్య, జంతు వధశాల రూ 1,09,500/-లుకు హెచ్చు పాటదారుడుగా ఎస్ .గౌస్ బాషా, టాయిలెట్స్ రూ7,700/-లుకు హెచ్చు పాటదారుడుగాఎ. మునిశేఖర్ రెడ్డి, ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ రూ 40,000/-లుకు హెచ్చు పాటదారుడుగాఎం. నవీన్ కుమార్ లు పాడుకున్నారు.గత సంవత్సరం వేలంపాట ద్వారరూ26,56,400/-లు రాగా ప్రస్తుతం సంవత్సరం రూ 31,81,200/-లు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి

ఎల్ పి ఓ రూప రాణి,ఈవోపీఆర్డి శశిరేఖ, వైస్ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి వీరితో పాటు వార్డ్ మెంబర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యాలయంలో 'ఈ ఆఫీస్' విధానంలో ఫైల్స్ నిర్వహణ ఉండాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, మార్చి 10 (మనం బ్యూరో) : సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శుక్రవారం ఆకస్మికంగా తణిఖీ చేశారు. వైద్య ఆరోగ్య, విద్యా, మైన్స్, మైనారిటీ సంక్షేమ, జిల్లా సంక్షేమ, జిల్లా పంచాయితీ అధికారి, పౌరసరఫరాల, కార్యాలయాల్లో ఉద్యోగుల వివరాలను పరిశీలించారు. ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాల న్నారు. ప్రతి కార్యాలయంలో 'ఈ ఆఫీస్' విధానంలో ఫైల్స్ నిర్వహణ ఉండాలని, భవన సముదాయంలో అన్ని శాఖల ఉద్యోగులు ఐ.డి.ఓ.సిలో ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్లో బోజనం చేయాలన్నారు. అనంతరం ఐ.డి.ఓ.సిలో ఏర్పాటు చేసిన క్రచ్చే పిల్లల సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్చే కేంద్రాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను సంరక్షణ కేంద్రం క్రచ్చేలో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విదులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి కె.శ్రీనివాసరావు కలెక్టర్ వెంట ఉన్నారు.

కంటి వెలుగు కళ్ళజోళ్లు ప్రతి ఒక్కరికి అందాలి

- జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మార్చి 10 (మనం ప్రతినిధి):స్క్రీనింగ్ చేసిన ప్రతి ఒక్కరికి కళ్ళ జోడ్లు తప్పనిసరిగా అందేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో కంటి వెలుగు, కాన్పుల ప్రగతి , ఎనిమియా శాతం లపై వైద్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ కు వివరిస్తూ.జిల్లాలో 34 రోజులలో 38 క్యాంప్ ల ద్వారా 185 గ్రామాలలో కంటి వెలుగు నిర్వహించడం జరిగిందని 32 గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నదని అదేవిధంగా మున్సి పాలిటీలలో 42 వార్డులలో కంటి వెలుగు పూర్తికాగా ఆరు వార్డులలో జరుగు తున్నది అన్నారు.2,17,700 మందికి స్క్రీనింగ్ చేసి 31138 రీడింగ్ గ్లాసెస్, 6,023 ప్రిస్క్రిప్షన్ గ్లాస్ లు అందించడం జరిగిందన్నారు. కంటి వెలుగు క్యాంప్ బృందంకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...స్క్రీనింగ్ చేసిన ప్రతి ఒక్కరికి కంటి వెలుగు కళ్ళ జోడ్లు అందాలన్నారు.మాతా శిశు అభివృద్ధికి వైద్యాధికారులు కృషిచేయాల న్నారు. కాన్పుల సంఖ్య మరింత పెరగాలని సి సెక్షన్ తగ్గించాలని, ఎనీమియా శాతాన్ని తగ్గించాలన్నారు. కాన్పుల సంఖ్య అధికంగా చేసిన వారిలో గంగారం కోమట్ల గూడెం తీగలవేణి కొత్తగూడ దంతాలపల్లి మండలాల పిహెచ్సి వైద్యులను కలెక్టర్ అభినందించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు సూర్యనారాయణ సుధాకర్ వైద్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు కంటి వెలుగు ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష ఉపవైద్యాధికారులు డాక్టర్ ఉమా గౌరీ మురళీధర్ కంటి వైద్య నిపుణులు సత్యనారాయణ పి ఎస్ సి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నిధుల గురించే నిలదీస్తావా?

- వచ్చిన నిధులు తీసుకో.. లేదంటే వెళ్లిపో
- మండల సర్వసభ్య సమావేశంలో రభస

మిరుదొడ్డి, మార్చి 10, మనం న్యూస్: ఇంటి యజమాని కుటుంబ సభ్యులను బెదిరిస్తే అది పద్ధతి... యజమాని కూలీని బెదిరిస్తే అది ఆదేశం... అదే ఒక ప్రజా ప్రతినిధి మరో ప్రజా ప్రతినిధిని బెదిరిస్తే... మరి దాన్నేమంటారో ...! తెలియదు కానీ మిరుదొడ్డి మండల కేంద్రంలో మాత్రం సాక్షాత్తు ఒక ప్రజాప్రతినిధి మరొక ప్రజాప్రతినిధి పట్ల నిధుల గురించి కటువుగా మాట్లాడి అందరి ముందు నోరుపారేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మిరుదొడ్డి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా నీకు రెండు లక్షలు వచ్చాయి.. తీసుకో.. లేదంటే ఇక్కడి నుండి వెళ్లిపో.. మండలానికి వచ్చిన నిధులు సర్వసభ్య సమావేశంలోనే అడుగుతావా..? అంటూ ఎంపిటిసి సభ్యుడిపై ఎంపిపి ఘాటుగా మండిపడ్డారు. సర్వసభ్య సమావేశం ప్రారంభమైన వెంటనే మిరుదొడ్డి ఎంపిటిసి నర్సింలు గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మండలానికి వచ్చిన నిధులు ఎంత, గ్రామపంచా యతీలకు ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలని అడగడంతో వెంటనే ఎంపిపి గజ్జల సాయిలు సహనం కోల్పోయి ఏం మాట్లాడుతున్నావ్... దమ్మున్న ఎంపిపిని .. నీకు రెండు లక్షలు వచ్చాయి తీసుకో.. లేదంటే సభ నుండి వెళ్లిపో అంటూ అమర్యాదగా మాట్లాడడంతో వెంటనే ఎంపిటిసి నర్సింలు సభ నుండి వెళ్లిపోయే ప్రయత్నం చేశారు. దీంతో తోటి ఎంపిటిసి సభ్యులు నరసింహులును వెళ్లవద్దని కోరడంతో సర్వసభ్య సమావేశంలోనే ఎంపిటిసి నర్సింలు కూర్చొని నిరసన వ్యక్తం చేస్తూ ఏవైనా నిధుల గురించి అడగాలంటే జనరల్ బాడీ సమావేశంలో అడిగే హక్కు లేదా ..? అంటూ ఎంపిటిసి నర్సింలు వాగ్వాదానికి దిగారు. మిరుదొడ్డి గ్రామంపై ఎంపిపి సాయిలు సవతితల్లి ప్రేమ చూపుతున్నారని, నిధుల కేటాయింపులో పక్షపా తం వ్యవహరిస్తున్నారని, సమావేశంలో అడిగినప్పటికీ ఖర్చులు చెప్పడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు సర్ది చెప్పడం తో సర్వసభ్య సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, తహసీల్దార్ ఉదయశ్రీ, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, ఎంఈఓ ప్రభుదాస్, ఏఎంసి చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ

- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి,మార్చి 10 (మనం ప్రతినిధి) : జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర కుమార్ దీపక్‌తో కలిసి శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జిఓ అధ్యక్షుడు బొంకూరి శంకర్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ పరశురాంగౌడ్,జిల్లా కార్యదర్శి దుర్గం రాజయ్య, సహాధ్యక్షులు జంపయ్య, కోశాధికారి అఫ్రోజ్‌ఖాన్, పబ్లిసిటి సెక్రటరీ ఆడెపు హనుమంతు,ఆర్గనైజింగ్ సెక్రటరీ జక్కుల తిరుపతి, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ చర్లపల్లి జైలుకు వెళ్లడం తప్పదు

- మాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య

నర్మెట్ట, మార్చి 10, మనం న్యూస్ : కుటుంబ పాలన కుంభకోణాలు తప్ప 9 ఏళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటు చేసుకున్న అవకతవకలతో చర్లపల్లి వెళ్లడం ఖాయమనిమాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా బొమ్మకూరు రిజర్వాయర్ నుండి గండిరామారం వరకు శుక్రవారం చేపట్టిన పాదయాత్ర అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు లక్ష కోట్లు వెచ్చించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టిన గోదారి జలాలు సముద్రం పాలు తప్ప నేడు రిజర్వాయర్లలో చుక్క నీరు లేక వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు అందక వందల ఎకరాల పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు ఆర్భాటంగా తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఋణమాఫీ, దళిత బంధు సంగతి ఏంటో చెప్పాలని బాతాలు కొడుతూ ఫామ్ హౌస్ లో కుంభకర్ణుని నిద్ర తప్ప పిలిస్తే చర్చలకు వచ్చింది లేదని ఎద్దేవ చేశారు ధాన్యం కొనుగోలులో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తేమ శాతం ఎక్కువగా చూపించి రైతులను నిలువు దోపిడీ చేసిన మిల్లర్లతో కుమ్మక్కైన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటుందని ఇది రైతు దోపిడీ కాదా అన్నారు నేడోమాపు లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లడం తప్పదని అనంతరం కేసీఆర్ వంతే అని అన్నారు కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన రిజర్వాయర్లు తప్ప భూసేకరణలో విఫలమైన కేసీఆర్ ప్రభుత్వం ఓపెన్ కెనాల్స్ నిర్మాణాలు చేయలేక పోయిందని తెలిపారు బడుగు బలహీన వర్గాల అభివద్ధికి పాటుపడింది రాష్ట్రాన్ని దేశాన్ని అభివద్ధి పథంలో నిలిపింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ కు ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జంగిటి అంజయ్య, నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, ఓబిసి ప్రెసిడెంట్ ప్రవీణ్, మహిళా విభాగం అధ్యక్షురాలు బుడికే ఇందిరా, మాజీ కౌన్సిలర్ జనగామ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిధుల యాదయ్య, నియోజకవర్గ యూత్ ఇంచార్జి యాట క్రాంతి కుమార్, జనగామ టౌన్ యూత్ అధ్యక్షుడు మజీద్, సీనియర్ నాయకులు సరాబు మధు, కూకట్ల చంద్రమౌళి, బండి అశోక్, కనిబోయిన రామకష్ణ, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, చెవుల పరశురాములు, చెవుల రాజు తదితరులు పాల్గొన్నారు

నాగులమ్మ రాకతో నిండు జాతర మహాఘట్టం

- వేలాదిమంది భక్తులు మొక్కులు చెల్లింపు
- నాగులమ్మ దేవతను దర్శించుకున్న ప్రభుత్వ విప్ రేగా

మంగపేట, మార్చి 10, మనం న్యూస్ : ములుగు జిల్లా మంగపేట మండలం లక్ష్మి నర్సాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ నాగులమ్మ మహా జాతర మూడవ రోజు శుక్రవారం గోండోరై గుట్ట నుండి శ్రీ నాగులమ్మ తల్లి రాకతో మహాజాతర ముఖ్య ఘట్టం పూర్తి అయింది. తెల్లవారు జామున పాలమాకు ఒర్రె సమీపంలో ఉన్న వన దేవతను పూజారులు వడ్డెలు ఎర్ర మ్మ తొగు గుండా రమణక్కపేట మీదుగా రాజుపేట బస్ స్టాండ్ సెంటర్ వద్దకు తీసుకు వచ్చి గండోరై గుట్ట వద్ద మణి రూపంలో ఉన్న శ్రీ నాగులమ్మ అమ్మ వారికి పూజారులు వడ్డేలు ప్రత్యేక పూజలు చేశారు. వాగోడ్డు గూడెం మీదుగా రాజుపేట సెంటర్ కు తీసుకొని వచ్చి ఆదివాసీ సంప్రదాయ బద్దంగా ఎదుర్కోలు ఉత్సవాన్ని జరిపారు. శ్రీ నాగులమ్మ తల్లిని వన దేవతను గద్దెల మీద ప్రతిష్టించారు. నాగులమ్మ దేవతను ప్రభుత్వ విప్ రేగా దర్శించుకున్నారు. సాయంత్రం చుంచుపల్లిలో కొమరం వారి ఇంటి నుండి అడారాలను శ్రీ నాగులమ్మ ఆలయం వద్దకు తీసుకొని వచ్చి గద్దెల మీద నిలిపారు. శ్రీ నాగులమ్మ అమ్మ వారి కళ్యాణంను 12.15 గంటలకు శ్రీ నాగులమ్మ పగిడిద్ద రాజుల కళ్యాణం అంగరంగ వైభవం పూజారులు జరిపించారు. శ్రీ నాగులమ్మ ఉపాసకులు బాడిశ రామకష్ణ స్వామిజీ లోక కళ్యాణం కోసం 1:30 గంట లకు అగ్ని గుండంలో నడిచారు. జాతరలో ఫోక్ డ్యాన్సర్ జానులిరి పాట లు, డ్యాన్స్ లు సాంసతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాటితో పాటు ఆదివాసీ సాంసతిక నత్యలు జాతరకు వచ్చిన వారిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకష్ణ స్వామి, బాడిశ నాగరమేష్, పూజారులు బాడిశ నవీన్, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపారావు, ఇర్స నాగ లక్ష్మి, వడ్డేలు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క,కట్టం సమ్మక్క, ముయబోయిన శివ, కుర్సం నరేష్, కారం రాజేష్, సోడి శివ నాగేశ్వరి, చౌలం భవాని, కుర్సం హేమలత, కారం రమాదేవి, మడకం సుప్రజ పేరాంటాల్లు కుర్సం సీతక్క, కొర్స సమ్మక్క , కారం సుభలక్ష్మి, కుల పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, కొమరం మాధవ రావు, కోర్స నర్సింగ రావు, మడకం రాజేశ్వర్ రావు, శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

బెల్టు షాపులతో బెంబేలెత్తుతున్న జనం

- వీధి వీధికో బెల్టు షాప్
- గ్రామాలలో రాజమేలుతున్నా బెల్ట్ షాపులు
- వేకువజామునే మద్యం కోడైకూస్తుంది
- మత్తులో మునుగుతున్న యువత

మంథని,మార్చి 10 మనం న్యూస్ : మంథని పట్టణ ప్రాంతంతో పాటు గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుంది. చాప కింద నీరు వలే యువత భవిష్యత్తు మత్తులోకి వెళుతుంది. వీధి వీధికో బెల్ట్ షాపు ఏర్పాటు చేయడంతో భవిష్యత్తు భావి యువత జీవితం అంధకారంలోకి వెళ్తుంది. పోటీపడి మరి బెల్ షాపులు ప్రారంభించడం జరుగుతుంది. గ్రామాల్లో బహిరంగంగా వేలంపాట ద్వారా బెల్ట్ షాపులు చేజిక్కించుకున్న బెల్ట్ షాపుల యజమానులు మద్యం ప్రియుల నుండి అందిన కాడికి దోచుకుంటున్నారు. బెల్ట్ షాపులలో అధిక ధరకు మద్యం అమ్మడం, వంటి కార్యక్రమాలు గ్రామీణం లో కోకొల్లలుగా జరుగుతున్నప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.బెల్ట్ షాపులపై కొరడా జూలు పించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో గ్రామాలలో బెల్ట్ షాపులు రాజ్యమేలుతున్నాయి. అధిక ధరకు మద్యం విక్ర యించడం ద్వారా అప్పుచేసి మరి యువత మద్యం కొనుగోలు చేయడం ద్వారా,యువత మానసికంగా ఆర్థికంగా చాలా ఇబ్బందుల పాలవు తున్నారు. పొద్దు మాపు,పగలు,రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలు బెల్ట్ షాపులు నడవడం వల్ల బెల్టు షాపులలో మద్యం లభిచడంతో గ్రామాలలో వేకువ జామునే మద్యం కోడై కూస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాల్సిందిగా సగటు యువత కోరుతుంది. మంథని పట్టణంలోని పలు మద్యం షాపుల్లో కల్తీ మద్యం విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా మద్యం వ్యాపారులు ఎమ్మార్పీ ధరకు మద్యం విక్ర యించకుండా అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి నకిలీ మద్యం విక్కీ విక్రయాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మన ఊరు- మన బడి పనుల పురోగతిని తనిఖీ చేసిన కలెక్టర్

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

వైరా, మార్చి 10 (మనం న్యూస్) : మన ఊరు- మన బడి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శుక్రవారం ఆకస్మిక తణిఖీ చేశారు. వైరా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, మండల

ప్రాథమిక పాఠశాల, తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయం, బాలికల జూనియర్ కళాశాలల్లో రూ.65 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులు, అదనపు గదుల నిర్మాణం, కిచెన్ షెడ్, టాయిలెట్స్, ఫ్లోరింగ్, కాంపౌండ్వాలు, త్రాగునీరు, సంపు, వైరింగ్ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం కలెక్టర్ వైరా మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగశేషు, పంచాయితీ రాజ్ ఇఇ కెవికె. శ్రీనివాస్, వైరా మునిసిపల్ ఇంచార్జి కమీషనర్ అనిత, తహసీల్దార్ అరుణ, డి.ఇ. నవీన్, మండల ఎడ్యుకేషనల్ అధికారి వెంకటేశ్వర్లు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు శిభరాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

వైరా మండల కేంద్రం రాజీవ్ విద్యామిషన్లో ఏర్పాటు చేసిన కంటివెలుగు వైద్య శిభిరాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తణిఖీ చేశారు. కంటి వెలుగు కేంద్రంలో రోజువారి నిర్వహిస్తున్న పరీక్షలు, అందిస్తున్న కళ్ళజోళ్ల వివరాలను, ప్రిస్క్రిప్షన్ కళ్ళజోళ్ళ ఇండెంట్లను కలెక్టర్ పరిశీలించారు. కంటి వెలుగు కేంద్రానికి 506 కళ్ళజోళ్లు రావడం జరిగిందని, పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లు పంపిణీ చేయడం జరుగుతుం దని, అవసరమైన వారికి ప్రిస్క్రిప్షన్ కళ్ళజోళ్ళను ఇండెంట్ పెట్టడం జరిగిందని వైద్యులు వివరిం చారు. కేంద్రంలో జిల్లా కలెక్టర్ కంటి వైద్య పరీక్ష లు చేయించుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డ్రామాలతి, కంటి వెలుగు ఇంచార్జ్ శ్రీదర్, వైద్యులు ఉదయలక్ష్మీ, మాదవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేయకపోతే తెలంగాణ తరహాలో ఉద్యమించి సాధిస్తాం

- న్యూఢిల్లీలో కవిత నిరసన దీక్షకు నామ సంఘీభావం
- రిజర్వేషన్ బిల్లును ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలి
- మాటలు కాదు చేతల్లో చేసి చూపించాలి
- కవిత నిరసన దీక్షలో కేంద్రంపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మండిపాటు

ఖమ్మం, మార్చి 10 (మనం బ్యూరో) : ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ లోక్ సభ సెషన్ లోనే ప్రవేశపెట్టి, ఆమోదించాలని, లేకుంటే తెలంగాణ తరహాలో పోరాడి మేమే సాధించుకు తీరుతామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. బిల్లును పార్లమెంట్లో ఆమోదించేంత వరకు కేంద్రాన్ని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలనే డిమాండ్ తో శుక్రవారం భారత జాగృతి సంస్థ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా నామ దీక్షలో కూర్చుని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ సుధీర్ఘకాలంగా మహిళా రిజర్వేషన్ బిల్లు పెండింగ్ లో ఉందన్నారు. బిల్లు పాస్ అయితే చట్ట సభల్లోకి మహిళలు పెద్ద ఎత్తున అడుగు పెట్టి, ప్రజా సమస్యలపై ఎక్కువ స్థాయిలో తమ వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందన్నారు. కానీ కేంద్ర సర్కార్ బిల్లు అమోదించకుండా నిర్లక్ష్యవైఖరిని అవలంభిస్తూ కావాలనే కాలయాపన చేస్తుందన్నారు. 16లో లోక్ సభలో ఈ బిల్లు కోసం కేంద్రంపై వత్తిడి తీసుకురావడం జరిగిందని, 17వ లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలమంతా మాట్లాడం జరిగిందని చెప్పారు. పార్లమెంటరీ నాయకులు మీటింగ్ లో కూడా ఈ విషయమై ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. కనీసం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే మహిళా బిల్లును ఆమోదించి, మహిళలకు సపోర్టుగా నిలవాలని, లేకుంటే చరిత్రలో మహిళా వ్యతిరేకులుగా నిలిచిపోతారని నామ పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం మాటలు తప్ప చేతల్లో చేసి చూపించడం లేదని మండిపడ్డారు. అందుకే కవిత తెలంగాణ నుంచి ఢిల్లీ వచ్చి నిరసన దీక్షకు కూర్చొవాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగానైతే రోడ్ల మీదకు వచ్చి పోరాడి సాధించుకున్నామో అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా సాధించుకుంటామని నామ పేర్కొన్నారు. మహిళలంతా సమైఖ్యమై బీజేపీపై పోరాడేందుకు ఇదే మంచి సమయం, అవకాశం అన్నారు. 2014 ఎన్నికల్లో మహిళా రిజర్వే షన్లపై బీజేపీ మాట ఇచ్చి తప్పిందని, 2019 ఎన్నికల్లోనూ మళ్ళీ మాట మార్చారని నామ ధ్వజమెత్తారు. రాజ్యసభ ఆమోదించినా కేంద్రం ఎందుకు ఇన్నేళ్లూ బిల్లును పెండింగ్లో పెట్టిందని నామ ప్రశ్నించారు. ప్రపంచాన్ని గమనిస్తే ఆస్ట్రేలియా పార్లమెంట్లో 30 శాతం, సౌతాఫ్రికాలో 42, స్వీడన్ 47, చైనా 25, నేపాల్ 32, యూకే 32 శాతానికి పైగా మహిళా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉంటే భారతదేశంలో కేవలం 11 శాతం మంది మహిళలు మాత్రమే చట్ట సభల్లో ప్రాతినిధ్యం ఉందని నామ గుర్తు చేశారు. కవిత చేసే పోరాటానికి అండగా ఉండి, రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నామ స్పష్టం చేశారు. పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు కూడా పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులవి మతి భ్రమించిన మాటలు

- గంగులకు చార్జిషీటు కాదు..
- ఆయన చేసిన అభివృద్ధికి అవార్డునివ్వాలి
- కరీంనగర్ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, మార్చి 10 (మనం న్యూస్): కరీంనగర్‌లో నిర్వ హించిన బహిరంగ సభలో కాంగ్రెస్ నాయ కులు మతి భ్రమించిన వ్యాఖ్యలు చేశారని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు. కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళ్తూ, దేశంలోనే ప్రత్యేకతను సాధించి ందని, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజలు రాష్ట్రంలో జరుగుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. ఇవేమీ కళ్లకు కనిపించని కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అర్థం లేని వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల మోచేతి నీళ్లు తాగి, స్వప్రయోజనాల కోసం తెలంగాణ ప్రాంతానికి తీరని ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదని విమర్శిం చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం కెసిఆర్ చేసిన పోరాటం, ఇప్పుడు బంగారు తెలంగాణ కోసం ఆయన చేస్తోన్న కృషి ప్రజలకు తెలుసని, కాంగ్రెస్ నాయకుల తీరు, వారి కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తుపాకులు పట్టుకుని తిరిగే రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతికత లేదని సునీల్‌రావు వ్యాఖ్యానించారు. తెచ్చింది తామే అని ప్రకటించుకోవ డం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రజలను మభ్య పెట్టి మిడ్ మానేరు ప్రాజెక్టు మట్టి పనులు చేసి, ప్రాణహిత చేవేళ్ళ ప్రాజెక్టు పనుల కాంట్రాక్టులతో అడ్వాన్సుల పేరిట వందల కోట్ల రూపాయలు అవినీతి చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన చిల్లర పనులకు ఆశపడి నోరు మెదపకుండ కూర్చు న్నది కాంగ్రెస్ పార్టీ నాయకులని నిప్పులు చెరిగారు. జీవన్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ కరీంనగర్ అభివృద్ధి కోసం చేసిందేమి లేదని, శ్రీధర్ బాబు మంత్రిగా ఉండి ఎల్లంపల్లి ప్రాజెక్టు కు తండ్రి పేరు పెట్టి, కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో తండ్రి విగ్రహం ఏర్పాటు చేశారు తప్పా జిల్లా అభివృద్ధి కోసం ఈ నాయకులు ఒరగబెట్టింది ఏమీ లేదని సునీల్ రావు విమర్శించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్ కు చార్జ్ షీట్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి లాంటి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. చార్జ్ షీట్ అంటే తెలియని రేవంత్ రెడ్డి దాని గురించి మాట్లాడటం చాలా విడ్డూరమన్నారు. కరీంనగర్ అభివృద్ధి విషయంలో మంత్రి గంగుల కమలాకర్ కు ఇవ్వాల్సింది చార్జ్ షీట్ కాదని, అవార్డు ఇవ్వాలని ఆ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణం చేసిన విశ్రాంతి భవనం చూస్తే చాలని అదే కరీంనగర్ అభివృద్ధి కి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ పాలిత ప్రాంతాల్లో ఉన్నాయా స్పష్టం చేయాలన్నారు. ఆనాడు వినోద్ కుమార్ ప్రతి పార్టీ నాయకుల ఇంటి గడప తొక్కి ప్రత్యేక తెలంగాణ కోసం కృషి చేసిన గొప్పనాయకు లన్నారు.. బిఆర్ఎస్ పార్టీ పై గంగుల కమలాకర్, వినోద కుమార్ ల పై విమర్శ లు చేసే నైతిక హక్కు రేవంత్ రెడ్డి కి గాని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గానీ లేదని నిప్పులు చెరిగారు. మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

అది గరీబోళ్ల గడ్డ- ఇక కలెక్టరేట్ అడ్డ

- పేదల నివాసాల మధ్య సమీకత భవనం
- ఏజే మిల్లు గ్రౌండ్లో 27 ఎకరాల సువిశాల స్థలం..
- త్వరలో ప్రారంభం కానున్న భవన నిర్మాణ పనులు
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులు..
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారం..
- ఎమ్మెల్యేలు అరూరి, పెద్ది, చల్లా తోడ్పాటు..
- ఏజే మిల్లు మాజీ కార్మికుల సహకారం మరువలేనిది : వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- సీఎం కేసీఆర్‌కు బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలిపిన నరేందర్
- మంత్రి ఎర్రబెల్లితో బొకే ఇచ్చి సంతోషాన్ని పంచుకున్న నన్నపునేని

వరంగల్, మార్చి 10, మనం ప్రతినిధి : ఇప్పటి వరకు గరీబోళ్ల గడ్డగా ఉన్న ప్రాంతం ఇక కలెక్టరేట్ అడ్డాగా మారనున్నదని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంపూర్ణ సహకారంతో వరంగల్ జిల్లా అధునాతన సమీకత కలెక్టరేట్ భవనం పేదల నివాసాల మధ్య నిర్మాణానికి మార్గం సుగమమైందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు పరిపాలన భవన నిర్మాణాల మంజూరుకు ఇతోధిక తోడ్పాటు నందించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ను జిల్లా ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని చెప్పారు. మొత్తం ఈ ప్రక్రి యలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంతో సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. అలాగే వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తోడ్పాటు, ఏజే మిల్లు కార్మికుల సహకారం మరువలేనిదని చెప్పారు. 27.08 ఎకరాల సువిశాల స్థలాన్ని రెవెన్యూ శాఖకు అప్పగిం చాలని చేనేత జౌళి శాఖకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు గురువారం జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించి గత కొంత కాలంగా జరిగిన కషిని శుక్రవారం వివరించారు.

పట్టుదలతో ప్రయత్నం సఫలం....

జిల్లాల పునర్విభజనతో వరంగల్ సమీకత జిల్లా కార్యాలయాల సముదాయం ఇక్కడి నర్సంపేట రోడ్డులోని లక్ష్మీపురం, ఖిలా వరంగల్ రెవెన్యూ శివారులోని ఆజంజాహి మిల్స్ స్థలంలో నిర్మించాలనే ప్రతిపాదన తొలుత సిద్ధమైందని ఎమ్మెల్యే నరేందర్ చెప్పారు. దీనికి జిల్లా ఎమ్మె ల్యేలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సుముఖత తెలపడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తనతో పాటు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో సీఎం కేసీఆర్‌ను కలిసి వివరించినట్లు నరేందర్ తెలిపారు. సీఎం ఆమోదంతో ఆజంజాహి మిల్స్ భూముల్లో నుంచి 6.16 ఎకరాలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 12 న ఉత్తర్వులు జారీ చేసిందని, ఇక్కడే చేనేత, జౌళి శాఖ కార్యాలయం, చేనేత కార్యకలాపాలు, శిక్షణ కేంద్రం ఏర్పాటు, గోడౌన్ సహా సొంతంగా టీఎస్‌సీఓ షోరూం నిర్మాణం, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు బోర్డింగ్, లాడ్జింగ్ సౌకర్యం కల్పించడానికి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, అపెరల్ ఎక్స్‌పోర్టు పార్క్స్ కమిషనర్ లేఖ మేరకు ప్రభుత్వం 2.32 ఎకరాలను కేటాయించిందని చెప్పారు. నుంచి 9.08 ఎకరాలను ప్రభుత్వం రెవెన్యూ శాఖకు అప్పగించిందని, 6.16 ఎకరాల స్థలంలో కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులు చేపట్టేందుకు కసరత్తు కూడా మొదలైం దన్నారు. దీనిపై మంత్రి ఎర్రబెల్లి ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర అధికారులతో మాట్లాడారని, డిజైన్ తయారీపై సూచనలు చేశారని, అధికారులు రూపొందించిన మ్యాప్‌ను కూడా పరిశీలించార న్నారు. ఈ క్రమంలో ఆజంజాహి మిల్స్ మాజీ ఉద్యోగులు సుప్రీంకోర్టును ఆశ్రయించారని, వాదనలు, ప్రతివాదనల అనంతరం సుప్రీంకోర్టు కొద్దిరోజుల క్రితం తుది తీర్పు వెలువరించినట్లు ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు.

కుడా వెంచర్లలో ప్లాట్లు ...

ఏజే మిల్లు మాజీ ఉద్యోగులకు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అభివద్ధి చేసిన స్థలంలో ప్లాట్లను కేటాయించాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని, మూడు నెలల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ధేశించి ందని ఎమ్మెల్యే నరేందర్ చెప్పారు. దీంతో ఏజే మిల్లు మాజీ ఉద్యోగులు 318 మందికి మడిపల్లి, అనంతసాగర్ గ్రామాల వద్ద కుడా అభివద్ధి చేసిన 'మా సిటీ' లో ప్లాట్లు కేటాయించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. సర్వోన్నత న్యాయ స

ఇక బ్యాటర్లపైనే భారం..!

ముగిసిన రెండో రోజు ఆట..

480 పరుగులకు ఆసీస్ ఆలౌట్

బ్యాటింగ్ మొదలుపెట్టిన టీమిండియా

అహ్మదాబాద్: బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ నాలుగో టెస్టు మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 480 పరుగులకు ఆలౌటైంది. ఉస్మాన్ ఖవాజా (180), కామెరూన్ గ్రీన్ (114) సెంచరీలు సాధించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమ్‌ఇండియా రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 36 పరుగులు చేసింది. క్రీజ్‌లో రోహిత్ శర్మ (17), శుభ్మన్ గిల్ (18) ఉన్నారు. దీంతో ఆసీస్ కంటే 444 పరుగులు వెనుకబడి ఉంది. మూడో రోజు పూర్తిగా బ్యాటింగ్ చేస్తేనే భారత్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆసీస్ మాదిరిగా టీమ్‌ఇండియా బ్యాటర్లు రాణించాలి.

ఉస్మాన్‌తో పాటు గ్రీన్ సెంచరీ

బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై ఆసీస్ బ్యాటర్లు ఉస్మాన్ ఖవాజా (180), కామెరూన్ గ్రీన్ (114) చెలరేగిపోయారు. ఓవర్‌నైట్ స్కోరు 255/4 తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్.. తొలి సెషన్‌లో ఒక్క వికెట్టూ ఇవ్వకపోవడం విశేషం. ఈ క్రమంలో గ్రీన్ కూడా టెస్టుల్లో తొలి సెంచరీని పూర్తి చేశాడు. వీరిద్దరూ కలిసి ఐదో వికెట్‌కు ఏకంగా 208 పరుగులను జోడించారు.

రవిచంద్రన్ అశ్విన్ (6/91) విజృంభించడంతో గ్రీన్‌తో పాటు క్యారీ (0) వెనువెంటనే పెవిలియన్‌కు చేరారు. ఆ తర్వాత వచ్చిన స్టార్క్ (6) కాసేపు అడ్డుగా నిలిచినా అశ్విన్ దెబ్బకు పెవిలియన్ చేరాడు. తొలి ఓవర్ నుంచి ఆసీస్ ఇన్నింగ్స్‌ను నడిపించిన ఉస్మాన్ ఖవాజా ఎట్టకేలకు అక్షర్ పటేల్‌కు వికెట్ సమర్పించాడు. డీఆర్ఎస్‌కు వెళ్లి మరీ టీమ్‌ఇండియా ఫలితం రాబట్టుకుంది. దీంతో 408 పరుగులకు 8 వికెట్లను ఆసీస్ కోల్పోయింది. అసలు కథ అప్పుడే స్టార్టయింది.

9వ వికెట్కు 50+

మరో రెండు వికెట్లు తీసి ఆసీస్‌ను త్వరగా ఆలౌట్ చేద్దామని భావించిన భారత్‌కు టాడ్ మర్ఫీ (41), లయన్ (34) కొరకరాని కొయ్యల్లా మారిపోయారు. వీరిద్దరూ 9వ వికెట్‌కు ఏకంగా 70 పరుగులను జోడించారు. అశ్విన్ బౌలింగ్లో మర్ఫీ వికెట్ల ముందు దొరికిపోయాడు. చివర్లో లయన్ కూడా అశ్విన్ బౌలింగ్లోనే విరాట్ కోహ్లీ చేతికి క్యాచ్ ఇచ్చిపెవిలియన్‌కు చేరడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. భారత బౌలర్లలో అశ్విన్ 6, షమీ 2.. జడేజా, అక్షర్ చెరో వికెట్ తీశారు.

మా నిజాయతీపై అనుమానం అక్కర్లేదు..

ఆసీస్ మీడియాపై మండిపడ్డ గావస్కర్

న్యూఢిల్లీ: బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో ఆట కంటే పిచ్‌ల గురించే ఎక్కువ చర్చ జరుగుతోంది. ఈ పిచ్‌లపై ఆస్ట్రేలియా మీడియా వ్యవహరిస్తున్న తీరుపై మాజీ దిగ్గజం సునీల్ గావస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. అలాగే.. కొంత మంది మాజీ ఆటగాళ్లు చేస్తున్న వ్యాఖ్యలు కూడా సరిగా లేవంటూ విమర్శించాడు. ఈ సిరీస్ ప్రారంభం కాక ముందు నుంచే పలువురు ఆసీస్ మాజీలు పిచ్లపై అక్కసు వెళ్లగక్కారు. వీరికి వంత పాడుతూ ఆస్ట్రేలియా మీడియా కూడా వ్యతిరేక కథనాలను ఇస్తోంది. తొలి టెస్టు జరిగిన నాగ్‌పూర్ పిచ్‌ను తమకు అనుకూలంగా భారత్ మార్చుకుందంటూ ఆసీస్ మాజీలు కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గావస్కర్ స్పందించాడు. ''ఇక్కడ ప్రతి బంతీ సవాల్ విసురుతోందని.. ఓవర్, ఓవర్‌కు పరిస్థితులు మారిపోతున్నాయని.. అందుకే భారత్లో ఆటను ఎంజాయ్ చేస్తున్నానని.. కెప్టెన్సీనీ ఆస్వాదిస్తున్నానని స్టీవ్ స్మిత్ చెప్పాడు. ప్రస్తుత ఆసీస్ ఆటగాళ్లు ఎవ్వరూ.. పిచ్లపై మాట్లాడం లేదు. కానీ.. విమర్శలన్నీ మాజీ ఆటగాళ్ల నుంచే వస్తున్నాయి. అది కొంత ఇబ్బందిపెట్టే విషయం. భారత్–ఆస్ట్రేలియా మధ్య స్నేహ సంబంధాలు 75 ఏళ్లకు చేరిన సమయంలో.. వాళ్లు చేస్తున్న వ్యాఖ్యలు సరిగా లేవు' అంటూ సన్నీ ఓ మీడియాతో అన్నాడు. 'ఇక పిచ్ అనేది ఇరు జట్లకు ఓకే విధంగా ఉంటుంది. విదేశాలకు వచ్చినప్పుడు దాన్ని అంగీకరించి ఆడాలి. సొంతగడ్డపై ఉండే పిచ్లు ఇక్కడ లభించవు కదా. మరి అలాంటప్పుడు ఇలాంటి కించపరిచే పదాలు వాడటం.. భారత నిజాయతీ, నైతికతపై అనుమానం వ్యక్తం చేయడం సరికాదు. ఏ దేశమూ నిజాయతీ, నైతికతపై గుత్తాధిపత్యం కలిగి ఉండదు. నేను భారతీయుడిగా గర్వపడతాను. ఎవరైనా భారతీయులపై, నాపై అనుమానాలు వ్యక్తం చేస్తే.. నా మనసులోని మాటలను బయటపెడతాను' అంటూ గావస్కర్ వివరించాడు.

ఫ్రాంచైజీ లీగ్‌ల నుంచి

అంతర్జాతీయ క్రికెట్‌ను కాపాడుకోవాలి: ఎంసీసీ

న్యూఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌ల హవా నడుస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్, బిగ్బాష్ లీగ్, దక్షిణాఫ్రికా టీ20 లీగ్.. ఇలా ఫ్రాంచైజీ క్రికెట్‌తో ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు వస్తున్నాయి. అయితే, దీనివల్ల అంతర్జాతీయ క్రికెట్ మనుగడకు కష్టంగా మారే అవకాశం ఉందనే ఆందోళన క్రికెట్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో మెరిల్బోన్ క్రికెట్ క్లబ్ కూడా ఇదే అంశంపై స్పందించింది. అంతర్జాతీయ క్రికెట్‌ను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వ్యాఖ్యానించింది. అందుకోసం ఐసీసీ తక్షణమే జోక్యం చేసుకోవాల్సి ఉందని పేర్కొంది. లేకపోతే భవిష్యత్తు ప్రణాళిక కార్యాచరణపై తీవ్ర ఒత్తిడి పడే అవకాశం ఉందని తెలిపింది. దుబాయ్ వేదికగా జరిగిన సమావేశం ఉద్దేశం కూడా ఇదేనని వెల్లడించింది.''ఫ్రాంచైజీ క్రికెట్ క్రమంగా పెరుగుతోంది. దీని వల్ల అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూలింగ్‌కు ప్రమాద ఘంటికలు మోగే అవకాశాలు లేకపోలేదు. అందుకే తక్షణమే క్రికెట్ ప్రపంచం స్పందించాలి. తక్కువ నిడివితో వచ్చిన ఫ్రాంచైజీ టోర్నీలతో ఇప్పుడు క్రికెట్ భవిష్యత్ షెడ్యూలింగ్ నిండిపోయిన వేళ.. అంతర్జాతీయ క్రికెట్‌ను ఎలా కాపాడుకోవాలి, రాబోయే పదేళ్ల కాలంలో ఇంటర్నేషనల్ క్రికెట్‌ను ఎలా వృద్ధిలోకి తీసుకోవాలనే విషయాలపైనే దుబాయ్ వేదికగా చర్చించాం. పురుషుల క్రికెట్ 2023 సీజన్ షెడ్యూల్‌ను తీసుకుంటే అందులో ఎక్కువగా ఫ్రాంచైజీ క్రికెట్కే చోటు దక్కింది. దీని వల్ల చిన్న దేశాలతో ద్వైపాక్షిక సిరీస్‌లకు స్థానం లేకుండా పోతోంది. ఇక మహిళల ఎఫ్టీపీ మాత్రం చాలా స్పష్టంగా ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌ను దేశీయ లీగ్‌లు అతిక్రమించలేదు'' అని ఎంసీసీ తెలిపింది.

పరిష్కారం కనుగొనాలి: గంగూలీ

''టెస్టు క్రికెట్టే అసలైన గేమ్ అని ఇప్పటికీ నమ్ముతా. క్రికెట్ వ్యాప్తికి అదే పెద్ద ప్లాట్‌ఫామ్. గొప్ప ఆటగాళ్లుగా మనల్ని ఆవిష్కరించుకునే అవకాశం ఉంది. అయితే, టెస్టు క్రికెట్‌కు ఫ్రాంచైజీ లీగ్ క్రికెట్‌కు మధ్య బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఉంది. అన్ని దేశాలూ దీనిపై దృష్టిసారించాలి'' అని టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తెలిపాడు. ఎంసీసీ నియమించిన డబ్ల్యూసీసీ (వరల్డ్ క్రికెట్ కమిటీ) సభ్యుల్లో గంగూలీ కూడా ఉన్నాడు.

ఇక్కడ రోహిత్ శర్మ నేర్చుకొనేందుకు

అవకాశాలు పుష్కలం: రవిశాస్త్రి

న్యూఢిల్లీ: బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో తొలి మూడు టెస్టులు కేవలం మూడు రోజుల్లోనే ముగిశాయి. అయితే నాలుగో టెస్టు జరుగుతున్న అహ్మదాబాద్ పిచ్ మాత్రం బ్యాటర్లకు అనుకూలంగా ఉంది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (180)తోపాటు కామెరూన్ గ్రీన్ (114) సెంచరీలు సాధించారు. ఈ క్రమంలో ఆసీస్ వికెట్ల కోసం భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. టీమ్‌ఇండియా సారథి రోహిత్ శర్మ బౌలర్లను మారుస్తూ ఫలితం రాబట్టినా.. ఇద్దరు బ్యాటర్లు శతకాలు సాధించడంతో ఆసీస్ ముందంజలో నిలిచింది. అయితే, ఇలాంటి కఠిన పరిస్థితుల్లో జట్టును నడిపించడం సవాల్తో కూడుకున్నదేనని, మరిన్ని విషయాలు నేర్చుకోవడానికి రోహిత్కు ఇదొక సదావకాశమని టీమ్‌ఇండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి తెలిపాడు. ''నాలుగో టెస్టు మ్యాచ్ రోహిత్ శర్మ నేర్చుకోవడానికి మంచి అవకాశం. టెస్టులు త్వరగా ముగుస్తున్న తరుణంలో.. అహ్మదా బాద్ పిచ్ మంచిదే. వికెట్లు అనుకున్నంత వేగంగా పడటం లేదు. ఇలాంటప్పుడే వనరులను సరైన పద్ధతిలో వినియోగించుకోవాల్సి ఉంటుంది. మంచి పిచ్ మీద విదేశాల్లోనూ, స్వదేశంలోనూ కెప్టెన్సీ నిర్వహించడం సవాల్తో కూడుకున్నదే. రోహిత్ శర్మలో అద్భుతమైన నైపుణ్యాలు ఉన్నాయి. కానీ, వాటిని అవసరమైన సందర్భంలో వాడాలి. టెస్టులో ఏదైనా మంచి భాగస్వామ్యం నమోదు అవుతున్న ప్పుడు.. విడగొట్టడానికి తగిన ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలి'' అని రవిశాస్త్రి చెప్పాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్లో 480 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ కూడా తన మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 36 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (17), శుభ్మన్ గిల్ (18) ఉన్నారు. ఇంకా 444 పరుగులను భారత్ వెనుకబడి ఉంది.

హాట్ కేకుల్లా అమ్ముడుపోయిన వన్డే టికెట్స్..

నిరాశలో క్రికెట్ ఫ్యాన్స్

విశాఖపట్నం: ఇండియా–ఆస్ట్రేలియా జట్ల మధ్య ఈ నెల 19న విశాఖపట్నంలో వన్డే మ్యాచ్ జరగబోతుంది. ఇక్కడ జరుగుతున్న డే అండ్ నైట్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను సాయంత్రం 4 గంటల నుంచి ఆన్‌లైన్‌లో పెట్టిన ఆరగంటకే హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. ఇక ఆఫ్ లైన్ టిక్కెట్ల విక్రయం ప్రారంభమవుతుంది. పేటీఎం యాప్, పేటీఎం ఇన్ సైడర్ యాప్, ఇన్ సైడర్. ఇన్ వెబ్‌ల నుంచి టికెట్స్ కొనుగోలు చేశారు. ఇక భారత్–ఆస్ట్రేలియా మ్యాచ్‌కు ఆన్‌లైన్ టికెట్స్ ముగియడంతో క్రికెట్ ప్రేక్షకులు ఆఫ్ లైన్‌లో టికెట్స్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నెల 14 నుంచి పీఎం పాలెం క్రికెట్ స్టేడియం–బీ, జీవీఎంసీ మున్సిపాల్ స్టేడియం, రాజీవ్ గాంధీ క్రీడా ప్రాంగణాల్లో కొనుగోలు చేయవచ్చని నిర్వహకులు వెల్లడించారు. టికెట్ ధరలు రూ.600, రూ.1,500, రూ. 2000, రూ. 3000, రూ.3,500, రూ. 6000గా ఉండే అవకాలున్నాయి. ఇప్పటికే ఇండియా–ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్ట్ జరుగుతుంది.ఈ టోర్నీ ముగిసిన తర్వాత ఇరు జట్ల మధ్య వన్డే టోర్నీ ఆరంభమవుతుంది. ఇది మూడు వన్డేల సిరీస్. ఇందులో తొలి వన్డే ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈ నెల 17న జరుగుతుంది. తర్వాత సెకండ్ వన్డే 19న విశాఖపట్నంలో జరుగుతుంది. మూడో వన్డే చెపాక్ స్టేడియంలో జరుగుతంది. విశాఖపట్నంలో చివరిసారిగా వన్డే మ్యాచ్ 2019లో జరిగింది. గత ఏడాది మాత్రం ఇక్కడ ఒక టీ20 మ్యాచ్ మాత్రమే జరిగింది.

రోహిత్ కెప్టెన్సీ నచ్చింది..

కానీ నిర్ణయాలు ఇంకాస్త బెటర్‌గా ఉండాలి: డీకే

న్యూఢిల్లీ: టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై సీనియర్ ఆటగాడు దినేశ్ కార్తిక్ విభిన్నంగా స్పందించాడు. ప్రస్తుతం భారత్ – ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో దినేశ్ కార్తిక్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. నాలుగో టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆటలో రోహిత్ శర్మ్ తీసుకున్న పలు నిర్ణయాలపై డీకే విశ్లేషించాడు. అలాగే అక్షర్ పటేల్‌కు బౌలింగ్ ఇవ్వడం, కొత్త బంతిని తీసుకోవడం వంటి అంశాల గురించి చెప్పాడు.''తొలి రోజు ఆటలో చాలా భాగం రోహిత్ శర్మ కెప్టెన్సీ బాగుంది. ఫీల్డింగ్ ప్లేస్‌మెంట్‌లో ఉత్సాహంగా కనిపించాడు. సిల్లీ పాయింట్, షార్ట్ లెగ్ వంటి సాధారణ పద్ధతులను వాడలేదు. అయినా, నిలకడగా ఫీల్డింగ్ పొజిషన్‌ను కట్టుదిట్టంగా పెట్టాడు. తొలి రోజు మొదటి గంట ఆట మాత్రమే కాస్త వెనుకడుగు వేసినట్లు కనిపించింది. కానీ, తొలి రోజు నాలుగు వికెట్లు రాబట్టగలిగాడు. మధ్యలో స్మిత్, ఉస్మాన్ ఖవాజా క్రీజ్‌లో ఉన్నప్పుడు అంత సులువుగా బౌండరీలు రాలేదు. అయితే, అతడు కొత్త బంతిని తీసుకున్న సమయం సరైంది కాదు. అది గొప్ప నిర్ణయం కాదు'' ''ప్రస్తుతం భారత స్పిన్ క్రికెట్‌కు రెండు స్తంభాలుగా ఉన్న రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌తో రోహిత్ ఎక్కువగా ఓవర్లను వేయించాడు. మూడో స్పిన్నర్‌గా తీసుకున్న అక్షర్ పటేల్ ఎక్కడ? కొత్త బంతితో కూడా అతడు ఉత్తమంగా బౌలింగ్ చేయడం మనం చూశాం. కొత్త బంతిని తీసుకున్నప్పుడైనా సరే.. ఆ బంతితో బౌలింగ్ చేసే అవకాశం ఇస్తే బాగుండేది. స్వదేశీ పిచ్‌ల మీద బౌన్స్ రాబట్టగలడు'' అని దినేశ్ కార్తిక్ తెలిపాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్ – ఆసీస్ జట్ల మధ్య నాలుగో టెస్టు జరగుతోంది.

ఎన్టీఆర్ హీరోయిన్‌ను

అవమానించిన నయనతార..

్పట లేడీ సూపర్ స్టార్ నయనతార గురించి ప్రత్యేకంగా ఎవరికీ చెప్పాల్సిన అవసరం లేదు. కోలీవుడ్‌లో కానీ, టాలీవుడ్‌లో కానీ స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించిన ఘనత ఆమెకు ఉంది.ఇక హీరోయిన్‌గా ఉన్న దశలోనే ఆమెకు చాలా పొగరు అని ఇండస్ట్రీలో టాక్. మిగతా హీరోయిన్లతో సరిగా ఉండేది కాదని, ఆమె ఉన్న సినిమాలో ఇంకో హీరోయిన్ ఉంటే ఒప్పుకునేది కాదని కోలీవుడ్‌లో మాట్లాడుకుంటూ ఉంటారు. తాజాగా నయన్ అలానే చేసిందన మరో హీరోయిన్ చెప్పడం ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. యమదొంగ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బ్యూటీ మమతా మోహన్ దాస్. హీరోయిన్ గానే కాకుండా సింగర్ గా కూడా మంచి గుర్తింపు అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లో కూడా మంచి అవకాశాలను అందుకుంది. ఇక ఈ మధ్యనే క్యాన్సర్ తో పోరాడి గెలిచిన మమతా ఒక ఇంటర్వ్యూలో తనకు జరిగిన అవమానం గురించి చెప్పుకొచ్చింది. నేను ఒక సినిమాలో సాంగ్ చేయడానికి ఒప్పుకున్నాను. పెద్ద హీరో.. మంచి పారితోషికం అన్నారు. సరే అని నేను ఇచ్చిన డేట్స్ లో సెట్ కు వెళ్లాను. నాలుగు రోజులు సెట్ కు వెళ్లడం, కూర్చోవడం జరిగింది. అయితే తరువాత నాకు అర్థమైంది నన్ను వారు క్యాప్చర్ చేయడం లేదని, నాతో షూటింగ్ చేయడం లేదని.. ఇక తరువాత ఆరా తీస్తే అందులో నటిస్తున్న హీరోయిన్.. తాను వేరొక హీరోయిన్ తో నటించడం ఇష్టం లేదని చెప్పిందట. అందుకే వారు నాకు చెప్పకుండా నన్ను పక్కన కూర్చోపెట్టారు. ఆ విషయం తెలిసేసరికి నేను చాలా బాధపడ్డాను. అలా ఆమె వల్ల తన నాలుగు రోజులు టైం వేస్ట్ అయ్యిందని చెప్పుకొచ్చింది. అయితేఆ కథానాయిక ఎవరో కాదు నయనతారనే ఆ సినిమా రజినీకాంత్, జగపతి బాబు నటించిన కథానాయకుడు. ఆ సినిమాలో నయన్, రజిని పై జరిగే సాంగ్‌లో మమతా ఒక చిన్న షాట్ లో మాత్రమే కనిపిస్తుంది. ఈ సినిమా కోసం తన రెమ్యూనిరేషన్ తనకు వచ్చి ఉండొచ్చు కానీ, అలా నయన్ మాట్లాడి తనను అవమానించింది అనే బాధ మాత్రం లోపల ఇంకా ఉందని మమత చెప్పే విధానంలోనే తెలిసిపోయింది అంటున్నారు అభిమానులు.

రాజమౌళి 'మార్వెల్ మూవీస్'కు దర్శకత్వం వహిస్తే పార్టీ ఇస్తాను :రామ్ చరణ్

'ఆర్ఆర్ఆర్'ను ప్రమోట్ చేయడం కోసం రామ్ చరణ్ అమెరికా వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సినిమా టీమ్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటోంది. తాజాగా రామ్ చరణ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మార్వెల్ చిత్రాలకు రాజమౌళి దర్శకత్వం వహిస్తే తాను పార్టీ ఇస్తానని చెప్పారు. ''రాజమౌళి మార్వెల్ మూవీస్‌కు దర్శకత్వం వహించాలని నేను ఆశిస్తున్నాను. అదే జరిగితే.. అప్పుడు అందరికీ పార్టీ ఇస్తాను. నేను వాళ్ల ప్రతి సినిమాలో ఉండాలని అనుకుంటాను. ప్రస్తుతం సినిమారంగానికి ఎలాంటి హద్దులు లేవు. హాలీవుడ్, బాలీవుడ్ అనే భేదాలు లేవు. అలాంటి ఓ రంగంలో భాగమైనందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను'' అని అన్నారు. ఇక చిరంజీవి గురించి చెబుతూ.. ''మా అందరికీ ఇది భావోద్వేగమైన క్షణాలు. నేను అమెరికా రాబోయే ముందు నాన్న ఎంతో ఎమోషనల్ అయ్యారు. ఆయన తన సినీ ప్రయాణంలో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించారు. 80వ దశకంలో ఓసారి ఆస్కార్ వేడుకకు హాజరయ్యారు. అదే భారీ విజయంగా భావించారు. ఇక 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని పాట ఆస్కార్కు నామినేట్ అయిందని తెలిసినప్పుడు ఎంతో ఆనందించారు. ఆస్కార్ అవార్డు కోసం కొన్ని కోట్లమంది భారతీయులు ఎదురుచూస్తున్నారు. మాకు ఆస్కార్ సాధించడం ఒలింపిక్లో బంగారు పతకం లాంటిది'' అని రామ్ చరణ్ తెలిపారు.ఇక మరోవైపు ఆస్కార్ వేదికపై తాము డ్యాన్స్ చెయ్యడంలేదని తారక్ వెల్లడించారు. సినిమా ప్రమెషన్స్లో బిజీగా ఉన్న కారణంగా రిహార్సల్స్ చేసే సమయం లేదని చెప్పారు. కీరవాణి, ఆయన బృందం కలిసి 'నాటు నాటు' పాటను పాడతారని ఎన్టీఆర్ తెలిపారు.

మనం సినిమా

ఆస్కార్ వేదికపై డ్యాన్స్ చేయకపోవడానికి కారణమిదే: ఎన్టీఆర్

ప్రస్తుతం ఎన్టీఆర్ అమెరికాలో సందడి చేస్తున్నారు. ఆస్కార్ వేడుకకు హాజరయ్యేందుకు లాస్ ఏంజిల్స్ చేరుకున్న తారక్.. అక్కడ అభిమానులతో ముచ్చటిస్తున్నారు. అలాగే అక్కడి మీడియాకు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ జోష్ నింపుతున్నారు. ఇక తమ అభిమాన హీరోలు ఆస్కార్ వేడుకలో రెడ్ కార్పెట్ నడిచే రోజు కోసం సినీప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ విదేశీ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ మాట్లాడుతూ 'ఆర్ఆర్ఆర్' టీం రెడ్ కార్పెట్‌పై నడవడం గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ''అక్కడ నడవనుంది జూనియర్ ఎన్టీఆర్ లేదా కొమురం భీమ్ అని నేను అనుకోను. అలాగే రాజమౌళి, రామ్ చరణ్ అని కూడా అనుకోవడం లేదు. రెడ్ కార్పెట్‌పై నడిచేటప్పుడు మేము మొత్తం భారతదేశాన్ని మా హృదయాల్లో మోయనున్నాం, నేను ఆ క్షణం కోసం ఎదురుచూస్తున్నాను. అలాగే ఆస్కార్ వేదికపై 'నాటు నాటు' పాటను లైవ్‌లో చూడాలని ఆసక్తిగా ఉన్నాను. మేము ఆ పాటకు డ్యాన్స్ వేస్తామని కచ్చితంగా చెప్పలేను. నాకు, రామ్ చరణ్‌కు రిహార్సల్స్ చేసే సమయం లేదు. అందుకే మేము ఆస్కార్ వేదికపై డ్యాన్స్ చేయలేకపోతున్నాం. ఆ పాటను ఎప్పుడు విన్నా నా కాళ్లు డాన్స్ చేస్తూనే ఉంటాయి'' అని చెప్పారు. తాను అమెరికాలో ఉన్న కారణంగా తన పిల్లలను మిస్ అవుతున్నానని తారక్ అన్నారు. ''నేను నటుడినని నా పిల్లలకు తెలుసు. కానీ వాళ్లకు ఆస్కార్ అంటే ఏంటి.. దాని గొప్పతనం.. ఇలాంటి వాటి గురించి తెలీదు. నేను ఒక రోజు వాళ్లకు ఆస్కార్ గురించి గర్వంగా చెబుతాను. ఆస్కార్‌కు మనం వెళ్లామని గొప్పగా చెబుతాను. ఇక 'ఆర్ఆర్ఆర్'ను ఇంతగా ఆదరిస్తున్నందుకు ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు చెప్పాలి'' అంటూ సినిమాపై ఇంత అభిమానం చూపిన అందరికీ ఎన్టీఆర్ కృతజ్ఞతలు చెప్పారు. ఇక ఆస్కార్ నుంచి తిరిగి వచ్చాక కొరటాల శివ సినిమా షూటింగ్‌లో ఎన్టీఆర్ పాల్గొననున్నారు.

ఇంత అసహ్యంగా మాట్లాడతారా..

నాకు సంస్కారం ఉంది

దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్



'ఆర్ఆర్ఆర్'పై దర్శక–నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే. దీనిపై దర్శకుడు రాఘవేంద్రరావు, నటుడు–నిర్మాత నాగబాబు తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ క్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ ఈ వివాదంపై స్పందించారు. విద్యార్థులతో జరిగిన సెమినార్‌లో తాను మాట్లాడిన దాన్ని అర్థం చేసుకోకుండా చాలామంది ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని అన్నారు. తాను ఆ స్థాయిలో స్పందించగలనని కానీ, తన తల్లిదండ్రులు సంస్కారంతో పెంచారని విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. వారం కిందట రాజమౌళిని పొగుడుతూ ట్వీట్ చేస్తే, ఎవరూ స్పందించలేదని ఇప్పుడు వివాదాస్పదం చేశారని అన్నారు. ఈ వివాదాన్ని తాను కొనసాగించదలచుకోలేదని చెప్పారు.''గత వారం ఒక సెమినార్ జరిగింది. జాతీయ అవార్డు గ్రహీత 'మా బంగారు తల్లి' సినిమా దర్శకుడు రాజేశ్ టచ్రివర్ దీనికి సమన్వయకర్తగా ఉన్నారు. సినిమాపై ప్రేమ ఉన్న 20 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. సినిమా ఎలా తీయాలన్న అంశంపై చర్చించారు. చర్చలో భాగంగా సినిమాలు రెండు రకాలని, 'రిలీజ్ అయి పేరు వచ్చే సినిమాలు.. పేరు కోసం తీసే సినిమాలు' అని మాట్లాడుకున్నాం. ఇవి కాకుండా అవార్డులు, రివార్డులు కోసం తీసే సినిమాల గురించి చెబుతుండగా, 'మా సినిమాలు థియేటర్లో రిలీజ్ అవుతాయా' అని ఒకరు అడిగారు, 'ఇవి ఫెస్టివల్స్ కోసం తీసే సినిమాలు. అక్కడకు పంపడానికి కూడా చాలా ప్రాసెస్ ఉంటుంది. నాకు కూడా పూర్తిగా తెలియదు' అని చెప్పా. ఈ మాటల సందర్భంలోనే 'ఆర్ఆర్ఆర్' గురించి ప్రస్తావన వచ్చి 'అవార్డు వస్తుందా' అని విద్యార్థులు అడిగారు. మాటల్లో దాని గురించి చెబుతూ 'ఆర్ఆర్ఆర్'కు అంత డబ్బు ఖర్చుఅయిఉంటుంది. ఇప్పుడు ఆస్కార్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఆ డబ్బుతో ఎక్కువ సినిమాలు తీయొచ్చు' అని మాత్రమే చెప్పా. అవార్డుల కోసం తీసే సినిమాలకు అంత డబ్బు ఖర్చు పెట్టి చేయలేం కాబట్టి, ప్రయత్నించవచ్చు' అని విద్యార్థులకు సూచించా''

''రెండున్నర గంటల పాటు సినిమాల గురించి మాట్లాడితే, అది వదిలేసి, నిమిషం ఉన్న క్లిప్‌ను తీసుకుని, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడారు. స్పందించడం తప్పు కాదు. నిజంగా ఫీలై ఉంటే, 'మీరు మాట్లాడింది తప్పు' అని నాకు చెప్పవచ్చు. ఒకరు అకౌంట్లు అడగుతున్నారు. ఒకరు అసభ్య పదజాలంతో తిడుతున్నారు. చాలా అసహ్యంగా ఉంది. నేను కూడా అలాగే రియాక్ట్ అవ్వవచ్చు. కానీ, నాకు సంస్కారం ఉంది. ఆవేశపడి ఆరోగ్యం చెడగొట్టుకోవడం నాకు ఇష్టం లేదు. నేనేమీ గుర్తింపుకోసం ప్రాకులాడటం లేదు. ఈ వివాదాన్ని కొనసాగించాలన్న ఉద్దేశం కూడా లేదు. మూడు రోజుల కిందట కూడా 'మన భారత దేశానికి గౌరవాన్ని తెస్తున్న రాజమౌళిని అభినందించాలి' అని కూడా ట్వీట్ పెట్టా' మనకు ఆస్కార్ అనేది ఆలోచనలో లేని విషయం. అలాంటిది ఇప్పుడు 99శాతం అవార్డు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. అప్పుడు ఎవ్వరూ స్పందించలేదు. ఇప్పుడు అసభ్యపదజాలంతో దూషిస్తున్నారు. నన్నునా తల్లిదండ్రులు సంస్కారంతో పెంచారు. ధన్యవాదాలు'' అని అన్నారు. తమ్మారెడ్డి వ్యాఖ్యలపైదర్శకుడురాఘవేంద్రరావు స్పందిస్తూ.. 'రూ.80 కోట్లు ఖర్చు అంటూ చెప్పడానికి మీ దగ్గర అకౌంట్స్ ఏమైనా ఉన్నాయా? జేమ్స్ కామెరూన్, స్పీల్బర్గ్ వంటి పేరుపొందిన దర్శకులు డబ్బులు తీసుకుని మన సినిమా గొప్పతనాన్ని పొగుడుతున్నారని మీ ఉద్దేశమా?'' అంటూ